RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
PRESS
రెండు తెలుగు రాష్ట్రాల్లో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో
అనుభవం ఉన్న వారు
నియోజకవర్గ, జిల్లా విలేకరులు కావలెను
స్థానిక వార్తల సేకరణ
ఫోటోలు, వీడియోలు సేకరించగల వారు
రచనా నైపుణ్యం కలిగి ఉండాలి
ప్రజలతో మమేకం కాలిగిన వారు అధిక ప్రాధాన్యం
ఆసక్తిగల వారు వెంటనే సంప్రదించండి
మిగితా వివరాల కోసం
9391832673

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :186 | గురువారం అక్టోబర్ 29, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8



ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి..

భారత్ నుంచి పాకిస్థాన్‌కు ఆహ్వానం

- ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి పాక్‌కు భారత్ ఆహ్వానం.
- నవంబర్ 20--22 మధ్య దిల్లీలో ఎస్‌సీఓ సదస్సు.
- సివిలైజేషన్ డైలాగ్ ఫోరమ్‌కు 10 సభ్య దేశాలకు ఆహ్వానం.
- పాక్ సాంస్కృతిక శాఖ మంత్రి ఔరంగజేబ్ ఖాన్‌కు ఆహ్వానం.
- పాక్ సీనియర్ మంత్రి భారత్‌లో పర్యటిస్తే మూడేళ్లలో ఇదే తొలిసారి.

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్–పాకిస్థాన్ మధ్య అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. 18 నెలల తర్వాత తొలిసారి భారత్ నుంచి పాకిస్థాన్‌కు ఆహ్వానం వెళ్లింది. షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ తొలిసారి నిర్వహించనున్న సివిలైజేషన్ డైలాగ్ ఫోరమ్‌కు దిల్లీ వేదికకానుంది. దేశ రాజధానిలో నవంబర్ 20 నుంచి 22 మధ్య ఈ సదస్సు జరగనుంది. ఇందుకోసం ఎస్‌సీఓలోని 10 సభ్య దేశాలను భారత్ ఆహ్వానించింది
గతేడాది పహల్గాం ఉగ్రదాడికి భారత్ ఆపరేషన్ సిందూర్ తో గట్టిగా బదులిచ్చిన సంగతి తెలిసిందే. దాంతో భారత్–పాకిస్థాన్ మధ్య సంబంధాలు ఎన్నడూలేని స్థాయికి దిగజారాయి. ఇలాంటి సమయంలో ఎస్‌సీఓ సదస్సులో పాల్గొనాలంటూ పాక్ సాంస్కృతిక శాఖ మంత్రి ఔరంగజేబ్ ఖాన్‌ను కేంద్రం ఆహ్వానించింది. 2023లో గోవాలో జరిగిన ఎస్‌సీఓ విదేశాంగ మంత్రుల సమావేశానికి నాటి పాక్ విదేశాంగమంత్రి బిలావల్ భుట్టో జర్దారీ హాజరయ్యారు. ఇప్పుడు ఔరంగజేబ్ వస్తే.. ఒక సీనియర్ పాక్ మంత్రి భారత్‌లో పర్యటించడం మూడేళ్లలో ఇదే తొలిసారి అవుతుంది.

ఉగ్రవాదాన్ని ఖండించిన బ్రిక్స్ పార్లమెంటరీ వేదిక

సివిలైజేషన్ డైలాగ్ ఫోరమ్ కోసం సభ్యదేశాలన్నింటిని ఆహ్వానించినట్లు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అక్టోబర్ 20న వెల్లడించారు.

2లో..



మధ్యప్రదేశ్‌లో తుపాకీ గాయాలతో చీతా మృతి

- మధ్యప్రదేశ్‌లో తుపాకీ గాయాలతో 19 నెలల చీతా మృతి.
- కేఎన్‌జీ22 అనే మగ చీతాకు ఐదు తుపాకీ గుళ్ల గాయాలు.
- అక్టోబరు 25న తీవ్ర గాయాలతో గుర్తింపు.

2లో..



నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

- పశ్చిమాసియా ఉద్రిక్తతలతో మార్కెట్లకు నష్టాలు.
- సెన్సెక్స్ 352.64 పాయింట్లు పతనం.
- నిఫ్టీ 47.20 పాయింట్లు డౌన్.
- ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఎనర్జీ షేర్లలో అమ్మకాలు.
- ఆటో, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్లు.

2లో..

వీడియో కాల్స్‌తో నేరాలు:

డిజిటల్ అరెస్టులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

డిజిటల్ అరెస్టు పేరిట జరుగుతోన్న మోసాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సైబర్ నేరాలను డిజిటల్ దోపిడీగా అభివర్ణించింది. ఆ దోపిడీదారుల్ని నిర్దాక్షిణ్యంగా శిక్షించాలని, సైబర్ నేరగాళ్లపై ఉక్కుపాదం మోపాలని సర్వోన్నత న్యాయస్థానం అధికారులను ఆదేశించింది.



2లో..

సహాయక చర్యల్లో పాల్గొనండి: జన సైనికులకు పవన్ విజ్ఞప్తి



2లో..



ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్య రావద్దు..

అధికారులకు సీఎం కీలక ఆదేశాలు

నీటి నాణ్యతపై రాజీ పడొద్దని అధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో ఎస్‌టీపీలు, ట్రీటెడ్ వాటర్‌పై సీఎం ఈరోజు (బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, టీజీఎస్‌పీడీసీఎల్ ఎండీ జితేశ్ వి. పాటిల్, కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి రవి, సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుందరెడ్డి హాజరయ్యారు. ట్రీటెడ్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో ఏఐ టెక్నాలజీని వినియోగించాలని మార్గనిర్దేశం చేశారు.



2లో..

ఏసీబీకి చిక్కిన బంజారాహిల్స్ ఎస్సై

హైదరాబాద్: నగరంలోని బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఏసీబీ అధికారులు బుధవారం సోదాలు చేపట్టారు. రూ.లక్ష లంచం తీసుకుంటూ బంజారాహిల్స్ పీఎస్ ఎస్సై విజయ్ పట్టుబడ్డారు. బాధితుడి నుంచి రూ.10లక్షలు లంచం డిమాండ్ చేసిన ఎస్సై.. అందులోని రూ.లక్ష తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నారు. దీంతో విజయ్‌ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.



2లో..

రైల్ నిలయం వద్ద కాంగ్రెస్ ధర్నా.. మహేశ్‌గౌడ్, పొన్నం సహా పలువురు అరెస్ట్



2లో..

అర్నబ్ ముప్పు తొలగే వరకు అప్రమత్తంగా ఉండాలి:

- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో హోంమంత్రి అనిత పర్యటన.
- వరహానది ఉద్ధృతిపై క్షేత్రస్థాయిలో పరిశీలన.
- లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశం.
- పునరావాస కేంద్రాల్లో సహాయక చర్యలపై ఆరా.

నక్కపల్లి: అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత బుధవారం విస్తృతంగా పర్యటించారు. గడిచిన 24 గంటల్లో కురిసిన వర్షాలకు వరహానది ఉద్ధృతంగా ప్రవహిస్తుండడంతో ఆ ప్రాంతాన్ని పరిశీలించి, లోతట్టు గ్రామాల ప్రజల అప్రమత్తత,

2లో..

రైతులకు నీళ్లివ్వడంలో ప్రభుత్వం విఫలం: కేటీఆర్



తెలంగాణ భవన్‌లో మాట్లాడుతున్న కేటీఆర్. చిత్రంలో జీవన్‌రెడ్డి, అనిల్ జాదవ్, సుధీర్‌రెడ్డి, రాజయ్య తదితరులు

2లో..

హైస్పీడ్ రైళ్లు ఢీ.. 46 మంది మృతి!



2లో..

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 29, 2026

సంపాదకీయం

నాటి బీజేపీ విమర్శలే నేటి కాంగ్రెస్ నినాదాలా?

'ఓట్ల చోరీపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని మనం తిప్పికొట్టాలి. విలేఖరుల సమావేశాలు, పాదయాత్రలు, పురప్రముఖులు, మేధావులు, యువత, విద్యార్థులతో భేటీలు నిర్వహించాలి' అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. రెండు రోజుల క్రితం బీజేపీ కీలక నేతల భేటీలో ఆయన చేసిన నిర్దేశమది. ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు వీధి పోరాటాలు నిర్వహించిన ఎన్నో రోజులకు గానీ బీజేపీ అగ్రనేతలు పార్టీని దేశవ్యాప్తంగా కార్యాచరణకు పురిగొల్పకపోవడాన్ని బట్టి సమస్య తీవ్రతను అంచనా వేయడంలో కేంద్రం ఎంతో జాప్యం చేసినట్లే కనిపిస్తోంది. కాక్రోచ్ జనతా పార్టీ తలపెట్టిన నిరసన ప్రదర్శనలను అణచివేయడం, వారిని జైళ్లకు పంపడం, భయభ్రాంతులకు గురిచేయడంలో విజయవంతం కావచ్చు. సోషల్ మీడియాలో నిరసన ప్రదర్శనలు, విమర్శలు ప్రచారం కాకుండా అడ్డుకట్టలు వేయవచ్చు. కానీ రాజకీయ పార్టీలను మాట్లాడకుండా చేయడం అంత సులభం కాదు. జంతర్ మంతర్‌లో నిరసన తెలపడానికి వీలులేదని ఆదేశాలు జారీచేయవచ్చు కానీ ప్రవాహం తన దారిని తాను వెతుక్కున్నట్లు, నిరసన కూడా తన దారిని కూడా తాను వెతుక్కుంటుంది. నవరాత్రి ఉత్సవాలు ముగిశాయో లేదో కాంగ్రెస్ పార్టీ ఇక జాప్యం చేయకూడదన్నట్లుగా నవంబర్ 1న రామ్ లీలా మైదాన్‌లో భారీ ర్యాలీకి ఏర్పాట్లు చేసింది. దేశం నలుమూలల నుంచీ లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తలు ఢిల్లీని ముంచెత్తనున్నారు. మరో వైపు రకరకాల శక్తులు వివిధ రాష్ట్రాల్లోనే కాదు, వివిధ దేశాల్లో కూడా ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా ఊరేగింపులు కొనసాగిస్తున్నారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ అమెరికా, కెనడా, ఇంగ్లండ్, ఐర్లాండ్, జర్మనీ, స్పెయిన్, నెదర్లాండ్స్, జెక్, ఆస్ట్రేలియాలో కూడా ప్రవాస భారతీయ విద్యాధికులు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో బీజేపీ నేతలు జనంలోకి వెళ్లి, అసలు ఓట్ల చోరీయే జరగలేదని ప్రచారం చేయడం వల్ల ఎంత వరకు విజయం సాధించగలుగుతారు? ఇది చెప్పడం కష్టమే.

ఎవరూ తమకు తాముగా సమస్యలను తెచ్చిపెట్టుకోలేరు. ఒక్కోసారి అతి ఆత్మవిశ్వాసం, లెక్కలేనితనం, అతిగా ఇతరులపై ఆధారపడడం మూలంగా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం కూడా సమస్యలను తెచ్చిపెడుతుంది. ఇలాంటి స్వయంకృతాపరాధాలే కాదు, మన అదుపులోలేని విషయాలు కూడా మనకు సమస్యలు తెచ్చిపెడతాయి. అజేయ శక్తిగా భావించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీని కూడా ఇవాళ పరిపాలన, పార్టీ పరంగా మాత్రమే కాదు, అంతర్జాతీయ సమస్యలు కూడా చుట్టుముడుతున్నాయి. మోదీకి ఎదురవుతున్న సవాళ్లు, ఎదుర్కొంటున్న ఆరోపణలు ఆయన ప్రతిష్ఠకే కాదు, దేశ ప్రతిష్ఠకు కూడా సంబంధించినవి.

ప్రతిపక్షాలదేముంది! అవి తాము అధికారంలోకి తిరిగి రావడానికి చేయాల్సిన పనులన్నీ చేస్తాయి. సమస్యలను తీవ్రంగా చిత్రిస్తాయి. ఏ ఆధారం దొరికినా నానా హంగామా సృష్టిస్తాయి. గతంలో బీజేపీ కూడా ఇలాగే చేసింది. ఎన్నికల కమిషన్ బీజేపీని గెలిపించేందుకు ప్రయత్నిస్తున్నదంటూ ఇప్పుడు కాంగ్రెస్ చేస్తున్న ఆందోళన మాదిరే గతంలో బీజేపీ కూడా కాంగ్రెస్ ఎన్నికల అక్రమాలకు పాల్పడుతున్నదంటూ ఆరోపణలు చేసింది. ప్రధానంగా 2009--11 సంవత్సరాల మధ్య బీజేపీ ప్రతిపక్షంగా ఉన్నప్పుడు ఈవీఎంల విశ్వసనీయతపై ఉధృతంగా రాజకీయ ప్రచారం చేసింది. 2009 ఎన్నికల ప్రచారంలో ఈవీఎంల విశ్వసనీయతపై బీజేపీ నేత లాల్ కృష్ణ ఆడ్వాణీ అనేక ప్రశ్నలు లేవనెత్తారు. జర్మనీ, అమెరికాలోనూ ఈవీఎంలు ఉపయోగించడం లేదన్నారు. 2010లో ఆనాటి రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు 'ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది' అంటూ ఒక పుస్తకమే రాశారు. దానికి ఆడ్వాణీ ముందుమాట రచించారు. మళ్లీ బ్యాలట్ పేపర్లను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ బీజేపీ అనేక విలేఖరుల సమావేశాలు నిర్వహించింది. ఈసీకి అనేకసార్లు విజ్ఞప్తి చేసింది. రాష్ట్రపతికి కూడా వినతిపత్రాలు సమర్పించింది. ఎమర్జెన్సీలో అనేక అకృత్యాలకు పాల్పడిన నవీన్ చావ్లాను ఎన్నికల కమిషనర్‌గా నియమించినందుకు నాడు బీజేపీ భూమ్యాకాశాలను ఏకం చేసింది. అయినా కాంగ్రెస్ పట్టించుకోకుండా ఆయనకు సీఈసీగా పదోన్నతి కల్పించింది. ఎన్నికల కమిషనర్ల నియామకంలో ప్రభుత్వానికే పూర్తి అధికారాలు ఉండరాదంటూ నాడు బీజేపీ బలంగా డిమాండ్ చేసింది. ప్రధానమంత్రి, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా, ప్రతిపక్ష నేతను ఎన్నికల కమిషనర్లను నియమించే కమిటీలో చేర్చాలని కోరింది. ఆడ్వాణీ తన బ్లాగులో ఈ విషయంపై విస్తృతంగా రాశారు. విచిత్రమేమంటే ఏ ఈవీఎంలను బీజేపీ తీవ్రంగా విమర్శించిందో అధికారంలోకి వచ్చిన తర్వాత అదే ఈవీఎంలను సమర్థించింది. ఎన్నికల కమిషనర్లను నియమించే కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తికి స్థానం లేకుండా చేసింది.ఇవాళ చరిత్ర పునరావృతమవుతోంది. ఎన్నికల కమిషన్ బీజేపీ చేసిన ఆరోపణలనే ఇవాళ కాంగ్రెస్ మరింత ఉధృతంగా చేస్తోంది. నాడు నవీన్ చావ్లాకు ఉద్వాసన పలకాలని బీజేపీ సుప్రీంకోర్టుకు వెళితే, ఇప్పుడు కాంగ్రెస్ జ్ఞానేశ్‌కుమార్‌ను ఇంటికి పంపాలని కోర్టుకెక్కింది. ఎటొచ్చీ సర్ పేరుతో పెద్ద ఎత్తున ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారంటూ కాంగ్రెస్, ఇతర రాజకీయ పార్టీలు, కాక్రోచ్ జనతా పార్టీ పేరుతో యువతీ యువకులు, ప్రజాసంఘాలు ఇప్పుడు నిర్వహిస్తున్న స్థాయిలో నాడు ఆందోళనలు జరగలేదు. ఎన్నికల అక్రమాల ద్వారానే బీజేపీ విజయాలు సాధిస్తున్నదంటూ జరుగుతున్న ప్రచారం ఊపందుకుని, ప్రతిపక్షాలకు, ఇతర వ్యతిరేక శక్తులకూ అదే ప్రధానాస్త్రమైన తర్వాత కానీ ఆ పార్టీ అగ్రనేతల్లో కదలిక రాలేదు.ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఇప్పుడు ఎన్నికల అక్రమాలపై ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న ఆందోళనలే కాదు, ఇతరేతర పరిణామాలు కూడా సమస్యలను సృష్టిస్తున్నాయి. 2014లో కొత్తగా అధికారంలోకి వచ్చినప్పుడు ఉన్న సానుకూల పరిస్థితులు ఇప్పుడు తగ్గిపోతున్నాయి. ఆర్థికశాస్త్రంలో క్రమక్షీణ ప్రయోజన సిద్ధాంతం (లా ఆఫ్ డిమినిష్డ్ యుటిలిటీ) మాదిరి ఆయన ప్రయోజనం తిరోగమన ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నట్లు కనపడుతోంది.

ఎడిటర్ చైతన్య

ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్య రావద్దు..

మొదటిపేజీ తరువాయి

స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలి..

ప్రతి ప్లాంట్ దగ్గర స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ప్లాంట్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని సూచించారు. ఈ ప్లాంట్లపై హైడ్రా మానిటరింగ్ ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు ఇతర ప్రాంతాల్లో ల్యాండ్‌స్కేప్‌లు, రోడ్ క్లీనింగ్‌కు ట్రీటెడ్ వాటర్‌ను మాత్రమే వాడాలని సూచించారు. సెక్రటేరియట్, సీఎం కార్యాలయం ల్యాండ్‌స్కేప్‌లతో పాటు పబ్లిక్ పార్కుల్లో కూడా ట్రీటెడ్ వాటర్‌ను వినియోగించాలని నిర్దేశించారు. రైల్వే డిపార్ట్‌మెంట్‌తో పాటు మెట్రో రైల్‌ను కూడా ఈ పరిధిలోకి తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇతర అవసరాల కోసం వందశాతం ట్రీటెడ్ వాటర్‌ను వాడాల్సిందేనని.. దీన్ని తప్పనిసరి చేయాలని ఆదేశించారు.

ట్రీటెడ్ వాటర్ ట్యాంకర్లను ట్రాక్ చేయాలి..

ట్రీటెడ్ వాటర్ ట్యాంకర్లను ట్రాక్ చేయాలని.. దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ వాటర్ కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రీటెడ్ వాటర్‌నే వినియోగించాలని.. భవన నిర్మాణ అనుమతుల సమయంలోనే ఈ నిబంధనను విధించాలని మార్గనిర్దేశం చేశారు. ట్రీటెడ్ వాటర్ ప్లాంట్లను సోలార్ పవర్‌తో నడిపే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ప్రైవేట్ ఎస్‌టీపీలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

నీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షించాలి..

డేటా సెంటర్లకు కూడా ట్రీటెడ్ వాటర్‌ను అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. నవంబర్ 1వ తేదీ నుంచి డిసెంబర్ వరకు ఆదేశాలు అమలయ్యేలా చూడాలని ఆదేశించారు. భవిష్యతు అవసరాలకు అనుగుణంగా చర్యలు ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని.. అధికారులు నిర్లక్ష్యంగా ఉండవద్దని హుకుం జారీ చేశారు. మంచి నీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షించాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

హైస్పీడ్ రైళ్లు ఢీ.. 46 మంది మృతి!

మొదటిపేజీ తరువాయి

స్పెయిన్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. టోలెడో ప్రావిన్సులో రెండు హైస్పీడ్ రైళ్లు (ఎఅస్ట్రష్ట్ర-ంజూవవన ్తీఖఅఅం) ఢీకొన్న ఘటనలో 46 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 179 మంది గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బుధవారం ఉదయం ఈ ప్రమాదం జరిగినట్లు స్పెయిన్ రైల్ సిస్టమ్ ఆపరేటర్ ఏడీఐఎఫ్ వెల్లడించింది. దీంతో మాద్రిద్, సియదాద్ రియల్, అందాలూసియా నగరాల మధ్య రైళ్ల రాకపోకలు నిలిచిపోయినట్లు తెలిపింది.

మాద్రిద్ నుంచి సెవిల్లే వైపు ఒకే దిశలో రెండు రైళ్లు వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఆగి ఉన్న రైలును వెనుక నుంచి వేగంగా వచ్చిన మరో రైలు ఢీకొట్టడంతో దుర్ఘటన జరిగినట్లు తెలిపింది. రెండు బోగీలు పూర్తిగా పట్టాలు తప్పినట్లు సమాచారం. ఘటన సమయంలో ఒక రైల్లో 397 మంది, మరో రైల్లో 147 మంది ప్రయాణికులు ఉన్నారు. ఘటనకు గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఏడాది జనవరిలో దక్షిణ స్పెయిన్‌లో జరిగిన రైలు ప్రమాదంలో 45 మంది ప్రాణాలు కోల్పోయారు.

రైతులకు నీళ్లివ్వడంలో ప్రభుత్వం విఫలం: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

నదుల్లో నీళ్లు పారుతున్నా.. వాటిని సాగుకు వినియోగించుకోకుండా సముద్రంలోకి వదిలేశారని, అందుబాటులో ఉన్న నీటిని రైతులకు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కాళేశ్వరం పంపులు ఆన్ చేయకుండా పంటలను ఎండబెడుతున్నారన్నారు. రాష్ట్రంలో సాగునీరు, విద్యుత్ కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసమర్థ పాలన, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే.. తెలంగాణలో కరవు పరిస్థితులు నెలకొన్నాయని ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో నిర్మల్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్, భాజపా నాయకులు మంగళవారం భారాసలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. "మూడు నెలల్లోనే అన్నీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. మూడేళ్లు గడుస్తున్నా ప్రజలకిచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదు? జూన్ 19, 2026న భారాస బృందం కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించినప్పుడు లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు ప్రవహిస్తోంది. పంపులు ఆన్ చేసి నీటిని ఎత్తిపోయాలని ప్రభుత్వాన్ని కోరినా స్పందించలేదు. కాళేశ్వరం పంపులు ఆన్ చేస్తే.. ప్రాజెక్టుపై ఇంతకాలం చేసిన ఆరోపణలు తప్పని తేలిపోతాయనే భయంతోనే బటన్ నొక్కడం లేదు. గోదావరి నుంచి 750 టీఎంసీలు, కృష్ణా నుంచి 250 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లింది. ఈ నీటిని వినియోగించుకుని ఉంటే.. కోటి ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉండేది. రైతుల కష్టాలను పరిష్కరించాల్సిన ముఖ్యమంత్రి.. దిల్లీ పర్యటనలకే ప్రాధాన్యమిస్తున్నారు. తెలంగాణను ప్రస్తుత సంక్షోభం నుంచి బయటపడేయాలంటే.. కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష" అని కేటీఆర్ పేర్కొన్నారు. నవంబరు 11న నిర్మల్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

రైల్ నిలయం వద్ద కాంగ్రెస్ ధర్నా.. మహేశ్‌గౌడ్, పొన్నం సహా పలువురు అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

నవంబర్ 1న దిల్లీలో తలపెట్టిన నిరసన కార్యక్రమానికి ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసేందుకు రైల్వేశాఖ నిరాకరించిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ నేతలు రైల్ నిలయం వద్ద ఆందోళనకు దిగారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎమ్మెల్యేలు శ్రీగణేష్, నవీన్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, దానం నాగేందర్ తదితరులు ధర్నాకు దిగారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా రైల్ నిలయంలోకి దూసుకొచ్చేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో రైల్ నిలయం వద్ద కాసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ధర్నా చేస్తున్న నాయకులను అరెస్టు చేసి మోండా మార్కెట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. 6 రోజుల క్రితమే ఎంపీ అనిల్ యాదవ్ రైల్వే జీఎంను కలిసి తమ నిరసన కార్యక్రమానికి రెండు ప్రత్యేక రైళ్లు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. నిన్నటి వరకు కాలయాపన చేసిన రైల్వే అధికారులు సానుకూలంగా ఉన్నట్లు నమ్మించి.. చివరికి అనుమతి నిరాకరిస్తున్నట్లు నిన్న రాత్రి సమాచారం ఇచ్చారని పేర్కొన్నారు. ప్రత్యేక రైళ్ల కేటాయింపునకు దక్షిణ మధ్య రైల్వే నిరాకరించడంతో కాంగ్రెస్ నాయకులు ఆగ్రహానికి గురై రైల్ నిలయం వద్ద ఆందోళనకు దిగినట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా దిల్లీలో నిరసన కార్యక్రమానికి హాజరవుతామని, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసేంతవరకు వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

అర్నబ్ తుపాను బీభత్సం..



వేర్వేరు జిల్లాల్లో ఏడుగురి మృతి

అర్నబ్ తుపాను ఉభయగోదావరి జిల్లాలతో పాటు, ఉత్తరాంధ్రలో బీభత్సం సృష్టించింది. ఈదురుగాలుల తీవ్రతకు పలు చోట్ల చెట్లు, విద్యుత్తు స్తంభాలు కూలిన ఘటనల్లో ఏడుగురు మృతి చెందారు. విశాఖ పాత గోశాల సమీపంలో విద్యుత్తు స్తంభం కూలి మహిళ మృతి చెందగా, విశాఖ బాలాజీనగర్‌లో విద్యుత్ స్తంభం కూలి కె.మాధవి దుర్మరణం చెందారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో రెండు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు.

బీమవరంలోని చర్చి వద్ద చెట్టు విరిగిపడి చొక్కా కిషోర్(45) మృతి చెందగా, బొండాడవారివీధిలో విద్యుత్తు స్తంభం విరిగిపడి రాంబాబు (34) మృతి చెందారు. ఈదురుగాలుల ధాటికి భీమవరంలో దుకాణాలు, ఇళ్లు ధ్వంసమయ్యాయి. కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలంలోని ప్రకాష్‌పురంలో వృద్ధురాలు మృతి చెందారు. అదే

ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి..

మొదటిపేజీ తరువాయి

తజికిస్థాన్‌లో జరిగిన ఎస్‌సీఓ ప్రభుత్వాధినేతల మండలి సమావేశంలో భాగంగా ఈ ప్రకటన చేశారు. సభ్య దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో ఈ సదస్సును తొలిసారి నిర్వహిస్తున్నారు. ఎస్‌సీఓలో పది సభ్యదేశాలున్నాయి. చైనా, రష్యా, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్, కజక్‌స్థాన్ వ్యవస్థాపక దేశాలు కాగా.. బెలారస్, భారత్, పాకిస్థాన్, ఇరాన్ తర్వాత చేరాయి.

మధ్యప్రదేశ్‌లో తుపాకీ గాయాలతో చీతా మృతి

మొదటిపేజీ తరువాయి

మధ్యప్రదేశ్‌లో తుపాకీ గాయాలతో చికిత్స పొందుతూ 19 నెలల కేఎన్‌జీ22 అనే మగ చీత మృతి చెందింది. కునో నేషనల్ పార్క్ పరిధిలో ఉన్న షియోపోర్ టెరిటోరియల్ డివిజన్ విభాగంలో అక్టోబరు 25న తీవ్ర గాయాలతో ఉన్న చీతాను గుర్తించామని అక్కడి అటవీ శాఖ అధికారులు తెలిపారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం అది మరణించింది. దాని శరీరంలో ఐదు తుపాకీ గుళ్లను గుర్తించామని, వాటిని తొలగించి అత్యవసర సర్జరీ చేసినా బతకలేదని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ని ఏర్పాటు చేసింది.

నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

మొదటిపేజీ తరువాయి

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలు, చమురు ధరలు గరిష్ఠ స్థాయిలో కొనసాగుతుండడం వంటివి ప్రభావం చూపాయి. ఎఫ్ఎంసీజీ, ఐటీ, ఎనర్జీ షేర్లు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కోగా.. ఆటో, బ్యాంక్ స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీలను భారీ నష్టాల నుంచి గట్టెక్కించాయి.

సెన్సెక్స్ 73,253.44 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 73,598.67) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో దాదాపు వెయ్యి పాయింట్ల నష్టంతో 72,603.57 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. తర్వాత కోలుకుంది. దీంతో చివరికి సెన్సెక్స్ 352.64 పాయింట్ల నష్టంతో 73,246.03 వద్ద ముగిసింది. నిఫ్టీ 47.20 పాయింట్ల నష్టంతో 22,702.55 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.22గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టీసీఎస్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఎల్అండ్‌టీ, ట్రెంట్, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, ఇండిగో షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 115 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4049.42 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

వీడియో కాల్స్‌తో నేరాలు:

మొదటిపేజీ తరువాయి

డిజిటల్ మోసాలకు సంబంధించి దేశవ్యాప్తంగా తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు అన్నింటినీ ఒకచోటకు చేర్చాలంటూ నిందితులు వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. నిందితుల సౌలభ్యం కోసం బాధితులను ఇబ్బంది పెట్టలేమని తేల్చి చెప్పింది.

"మా అభిప్రాయం ప్రకారం.. డిజిటల్ అరెస్టులంటే డిజిటల్ దోపిడీనే. వీడియో కాల్స్ ద్వారా ఈ నేరాలకు పాల్పడుతున్నారు. వీరికి కఠిన శిక్షలు పడాల్సిందే. విచారణకు ముందే వారిని శిక్షించేందుకు చట్టంలో ఏదైనా అవకాశం ఉంటే దానిని ఉపయోగించాలి" అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది.

రాత్రివేళ రైళ్లలో మొబైల్ ఛార్జింగ్‌పై నిషేధం..

కమీషన్ల కోసం నిందితులు తమ కంపెనీ బ్యాంకు ఖాతాలను మ్యూల్ అకౌంట్లు (సైబర్ నేరాల సొమ్మును దాచడానికి)గా వాడుకోవడానికి అనుమతించిన ఆరోపణలపై 12 రాష్ట్రాల్లో 30కిపైగా కేసులు నమోదయ్యాయి. ఆ కేసుల్నింటిని ఒకేచోటుకి చేర్చి విచారించాలని కోరుతూ నిందితులు నిధి భండారీ, గౌరబ్ సాహా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే అత్యున్నత న్యాయస్థానం వారి అభ్యర్థనను తోసిపుచ్చింది. "డిజిటల్ అరెస్టులతో పెద్దమొత్తంలో ప్రజలను మోసగిస్తోన్న నేరస్థులకు ఎలాంటి వెసులుబాట్లు ఇవ్వబోం. నిందితుల సౌలభ్యం కోసం బాధితులు లేక దర్యాప్తు సంస్థలు వేరే ప్రాంతాలకు వెళ్లేలా ఆదేశించలేం. బాధితుల హక్కులను విస్మరించి నిందితుల ప్రయోజనాలను కాపాడలేం" అని ధర్మాసనం స్పష్టం చేసింది. దోపిడీ సొమ్మును హాంకాంగ్, బ్యాంకాక్‌లో డిపాజిట్ చేస్తే.. పరిష్కారం కోసం బాధిత వ్యక్తిని అక్కడికి వెళ్లమని చెప్పలేం కదా..? అని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. దీంతో నిందితులు తమ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. వారిపై దిల్లీ, మహారాష్ట్ర, గుజరాత్, తెలంగాణ, కేరళం సహా పలు రాష్ట్రాల్లో కేసులు నమోదయ్యాయి.

అర్నబ్ ముప్పు తొలగే వరకు అప్రమత్తంగా ఉండాలి:

మొదటిపేజీ తరువాయి

పునరావాస కేంద్రాలకు తరలింపుపై అధికారులతో చర్చించారు. పునరావాస కేంద్రాల్లో అందుతున్న సహాయక చర్యలపై ఆరా తీశారు. చిన్న గుమ్ములూరు, పెద్ద గుమ్ములూరు తదితర ప్రాంతాల్లో స్థానికులతో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో సహాయక చర్యలు చేపడుతున్న తీరుపై అధికారులను మంత్రి ప్రశంసించారు. అర్నాబ్ ముప్పు పూర్తిగా తొలగే వరకు అధికార యంత్రాంగం అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు కూడా తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు.

సహాయక చర్యల్లో పాల్గొనండి: జన సైనికులకు పవన్ విజ్ఞప్తి

మొదటిపేజీ తరువాయి

అమరావతి: అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని సహాయక చర్యల్లో పాలుపంచుకోవాలని జనసైనికులకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. కోస్తా జిల్లాలపై తుపాను తీవ్ర ప్రభావం చూపించిందని, చాలా చోట్ల ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని పవన్ తెలిపారు. తుపాను తీరం దాటినా వర్షాలు భారీగా కురుస్తాయని వాతావరణశాఖ చెప్పిందన్న ఆయన.. తుపాను బాధితులను సహాయక శిబిరాలకు తరలించి ఆహారం అందించాలని సూచించారు. రహదారులపై కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాల తొలగింపులో సిబ్బందికి సహకరించాలని ఓ ప్రకటనలో డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

తాగునీటి దుర్వినియోగంపై కఠిన చర్యలు

హైదరాబాద్ అక్టోబర్ 28 జన తెలంగాణ

ప్రజల ఫిర్యాదుతో జూబ్లీహిల్స్‌లో రూ.5 వేల జరిమానాలి
వాట్సాప్ ఫిర్యాదు అందిన వెంటనే క్షేత్రస్థాయి తనిఖీ
ఉల్లంఘన నిర్ధారణతో జరిమానా విధించిన అధికారులు
నీటి వృథాపై ఆధారాలతో ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి

తాగునీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు జలమండలి చర్యలు చేపడుతోంది. ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో ఉల్లంఘనలు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ పరిధిలో తాగునీటిని వృథా చేసిన ఓ నివాసానికి రూ.5 వేల జరిమానా విధించింది.

జూబ్లీహిల్స్ సర్కిల్, జూబ్లీహిల్స్ వార్డు పరిధిలోని రోడ్ నంబర్ 57, ప్లాట్ నంబర్ 1152లో తాగునీటిని ఇంటి ప్రాంగణం శుభ్రపరిచేందుకు వినియోగిస్తున్నట్లు స్థానికులు జలమండలి వాట్సాప్ నంబర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన నేపథ్యంలో జలమండలి అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేపట్టారు. అక్కడ తాగునీటి దుర్వినియోగం జరుగుతున్నట్లు నిర్ధారించుకుని, సంబంధిత నివాసానికి రూ.5 వేల జరిమానా విధించారు.



ఫిర్యాదు స్వీకరణ నుంచి క్షేత్రస్థాయి విచారణ, ఉల్లంఘన నిర్ధారణ, జరిమానా విధింపు వరకు చర్యలు చేపట్టడం ద్వారా తాగునీటి దుర్వినియోగాన్ని ఉపేక్షించబోమని జలమండలి స్పష్టం చేసింది. తాగునీటిని తాగడానికి, గృహ అవసరాలకు మాత్రమే పొదుపుగా వినియోగించాలని సూచించింది. ఇంటి ప్రాంగణాలు, రోడ్లు శుభ్రపరచడం వంటి పనులకు తాగునీటిని వృథా చేస్తే నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించింది.

నీటి దుర్వినియోగంపై ప్రజలే నిఘా పెట్టాలి:
తాగునీటి వృథా, దుర్వినియోగం ఘటనలు ఎక్కడైనా ప్రజల దృష్టికి వస్తే సంబంధిత ఫొటోలు, వీడియోలు, వ్యక్తులు లేదా సంస్థల వివరాలు, ఘటన జరిగిన ప్రాంతం, పూర్తి చిరునామాతో జలమండలి వాట్సాప్ నంబర్ 99499 30003 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసింది. అదేవిధంగా కస్టమర్ కేర్ నంబర్ 155313 ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని తెలిపింది.

ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును పరిశీలించి, అవసరమైన క్షేత్రస్థాయి విచారణ చేపడతామని, ఉల్లంఘనలు నిర్ధారణ అయిన పక్షంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. సమాచారం అందించిన వ్యక్తుల వివరాలను పూర్తి గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చింది.తాగునీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నీటి వృథాను అరికట్టడంలో ప్రజలు భాగస్వాములు కావాలని జలమండలి కోరింది.

ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కొనేలా గ్రామాలను సిద్ధం చేయాలి

ఉపాధి హామీ పనులతో జల సంరక్షణకు ప్రాధాన్యం
ప్రతి పంచాయతీలో పశువుల నీటి తొట్టెల నిర్మాణం
అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: మంత్రి సీతక్క

ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తే నీటి ఎద్దడి, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు గ్రామాలను ముందస్తుగా సిద్ధం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులను జల సంరక్షణతో అనుసంధానించి, గ్రామీణ కూలీలకు స్థానికంగానే ఉపాధి కల్పించాలని సూచించారు.

బుధవారం హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్ సెర్ప్ కార్యాలయం నుంచి స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, సెర్ప్ కమిషనర్ దివ్య దేవరాజన్‌తో కలిసి మంత్రి రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, జిల్లా, మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధి హామీ పనులు, నీటి సంరక్షణ, గ్రామాభివృద్ధి పనులు, మహిళా సంఘ భవనాల నిర్మాణ పురోగతిపై సమీక్షించారు. ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

జల సంరక్షణ పనులకు ప్రాధాన్యం
ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనులు చేపట్టి, పని కోరిన కూలీలకు ఉపాధి కల్పించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. రాష్ట్రంలోని 12,516 గ్రామ పంచాయతీల్లో పనులు ప్రారంభమయ్యాయని, మిగిలిన 244 పంచాయతీల్లోనూ వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. అక్టోబర్ 27న రాష్ట్రవ్యాప్తంగా 3,97,788 మంది కూలీలు ఉపాధి పనులకు హాజరయ్యారని, కూలీల భాగస్వామ్యాన్ని మరింత పెంచాలని తెలిపారు. ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్‌ను నియమించి పనులను సమర్థవంతంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీచార్జ్ పనులు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, చెరువుల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే పనులను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. నీటి వృథాను అరికట్టడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సర్పంచులను కోరారు. ఈ



సందర్భంగా నీటి సంరక్షణపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ రూపొందించిన 'జలసిరి' వీడియోను ఆవిష్కరించారు.

ప్రతి పంచాయతీలో పశువుల నీటి తొట్టెలు
వేసవిలో పశువులకు మేత, తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వీబీగ్రామ్ జి కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో పశువుల నీటి తొట్టెల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఒక్కో తొట్టె నిర్మాణానికి సుమారు రూ.24 వేల అంచనా వ్యయం ఉంటుందని తెలిపారు.

పశువులు తిరిగే ప్రాంతాల్లో, గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండే సామూహిక స్థలాలను గుర్తించాలని సూచించారు. ట్యాప్ కనెక్షన్‌కు సమీపంలో అనువైన స్థలాలను గుర్తించి, వాటి వివరాలను పంచాయతీ కార్యదర్శులు సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు అందజేయాలని ఆదేశించారు.

అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు
గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అవసరమైన నిధులను అందుబాటులో ఉంచుతోందని మంత్రి తెలిపారు. ఉపాధి హామీ నిధులను సద్వినియోగం చేసుకొని వర్మీషెడ్లు, పశువుల షెడ్లు, కమ్యూనిటీ హాళ్లు తదితర నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఒక్కో గ్రామానికి సుమారు రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు నిధులు సమకూరే అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఉపాధి పనుల బిల్లులు 15 రోజుల్లో వస్తాయని తెలిపారు.

ప్రతి గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండలస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించే సర్పంచులు, అధికారులకు నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచాలి
ఏజెన్సీ ప్రాంతాల్లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కూలీలకు ఉపాధి కల్పించాలని మంత్రి



సూచించారు. ఆయా ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు, ప్రజల జీవన విధానానికి అనుగుణంగా పనులను ఎంపిక చేయాలన్నారు. నీటి సంరక్షణ పనులు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచి వలసలను నివారించాలని ఆదేశించారు.

నవంబర్ 19న గ్రామ మహిళా సంఘ భవనాలను ప్రారంభించుకునేలా నిర్మాణ పనులను పూర్తి చేయాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

జీపీఎస్ఏపీలో గ్రామాభివృద్ధి వివరాలు
గ్రామాల అభివృద్ధి పనుల వివరాలను జీపీఎస్ఏపీ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేస్తున్నామని, ఇప్పటికే కోటి 12 లక్షల రికార్డులను పొందుపరిచామని మంత్రి తెలిపారు. గ్రామ పంచాయతీల సమగ్ర సమాచారాన్ని ఉపయోగించి పనుల ప్రణాళిక, అమలు, పర్యవేక్షణను మెరుగుపరచాలని సూచించారు. మౌలిక వసతులు, నీటి సంరక్షణ, ఉపాధి కల్పన, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యతనిస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తే జాతీయస్థాయి అవార్డులు సాధించవచ్చన్నారు. అవార్డుల ద్వారా లభించే అదనపు నిధులను గ్రామాభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పలు జిల్లాల సర్పంచులతో మంత్రి నేరుగా మాట్లాడి గ్రామాల్లో ఉపాధి, అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి సాధించిన సర్పంచులను అభినందించారు. ఇతర సర్పంచులు కూడా వారిని ఆదర్శంగా తీసుకొని పనులను వేగవంతం చేయాలని సూచించారు. గవర్నర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా తిరిగి నియమితులైన దాన కిషోర్‌ను మంత్రి అభినందించి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ రవీందర్, డీపీఓ వెంకయ్య, డీఐఓ అప్పలనాయుడు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, మిషన్ భగీరథ డీఈ సునీత, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్‌కుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కొమురయ్య, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖల ఈఈలు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటరుగా నమోదు కావాలి: మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నాగులపల్లిలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమం
బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

హైదరాబాద్--మహబూబ్‌నగర్--రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని ఫరూఖ్‌నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో నిర్వహించిన పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం జోరుగా సాగింది. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, పట్టభద్రుల ఎన్నికల ఇన్‌చార్జ్ బైకని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ... అర్హులైన ప్రతి పట్టభద్రుడు నిర్లక్ష్యం చేయకుండా విధిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో విద్యావంతుల పాత్ర కీలకమని, విజ్ఞులైన పట్టభద్రులు గతాన్ని, వర్తమానాన్ని బేరీజు వేసుకుని విజ్ఞతతో సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. గత బీఆర్ఎస్ హయాంలో యువతకు ఉపాధి, నాణ్యమైన విద్యతో పాటు అన్ని రంగాల్లోనూ సముచిత స్థానం దక్కిందని



గుర్తుచేశారు. పట్టభద్రుల సమస్యలపై నిరంతరం పోరాడేందుకు, యువత భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

?ఎన్నికల ఇన్‌చార్జ్ బైకని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఓటరు నమోదు ప్రక్రియను ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకుని అర్హులందరి పేర్లు జాబితాలో చేరేలా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ మండల



అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్, స్థానిక సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి, మాజీ సర్పంచులు శ్రవణ్ పట్వారీ, శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు బిశ్వ రామకృష్ణ, రాధాకృష్ణ, నాయకులు యాదయ్య, పోచయ్య గౌడ్, వెంకటయ్య గౌడ్, నరసింహా, జనార్దన్ గౌడ్, మల్లారెడ్డి, శేఖర్ రెడ్డి, రఘురాం రెడ్డి, దొడ్డి శ్రీనివాస్, కాటి మల్లేష్ యాదవ్ నాగభూషణం, భరత్, రాజశేఖర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

42వ వార్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి పైల భవాని జోరుగా ఇంటింటి ప్రచారం



పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం మమ్మురంగా సాగుతోంది. ఇందులో భాగంగా పట్టణంలోని 42వ వార్డులో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకుంటూ పార్టీ అభ్యర్థుల మద్దతు కోరారు. 42వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి పైల భవానిమాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రజల్లో అసంతృప్తి ఉందని అన్నారు. నిత్యవసర వస్తువులు ధరలు పెరగడం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు వంటి అంశాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, అమలను ఓటర్లు నిశతంగా గమనిస్తున్నారని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి లభిస్తున్న స్పందన తమకు ప్రోత్సహిస్తుందని అన్నారు. కూటమి నాయకులు ఎన్ని రాజకీయాల ప్రయత్నాలు చేసిన, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 42వ డివిజన్ అభ్యర్థిగా పైల భవాని కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, మేయర్ అభ్యర్థిగా కోలగట్ల శ్రావణి కు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

నూతనంగా ఎన్నికైన మండల పార్టీ ప్రెసిడెంట్ ని సన్మానించిన సర్పంచ్లు



చేగుంట మండల నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కసబోయిన భాస్కర్ ని ఈ రోజు పంచామృత రెస్టారెంట్ లో పలువురు సర్పంచ్ లు అనంతసాగర్ సర్పంచ్ వెంకటేశం గారి శ్రీధర్ ఉల్లి తిమ్మాయపల్లి సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ చందాయి పేట్ సర్పంచ్ తాలుక మహేశ్వరి సాయిబాబా పెద్ద శివనూర్ సర్పంచ్ నర్సింలు అనంతసాగర్ ఉపసర్పంచ్ చిక్కుడు స్వామి ఆర్టీఐ జిల్లా కార్యదర్శి చిక్కుడు మహేష్ గుండబోయిన అజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి తధానంతరం వారి గ్రామాల్లోని పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించి పార్టీ తరపున వారి గ్రామానికి నిధులు వచ్చేలా సహకరించాలని మండల పార్టీ అధ్యక్షులతో చర్చించారు ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం మాజీ కార్పొరేటర్ కంది శైలజ



మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ కంది శైలజ ఆధ్వర్యంలో బుధవారం బౌద్ధనగర్ డివిజన్ వార్డు కార్యాలయంలోని రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కంది శైలజ మాట్లాడుతూ.. అర్హులైన పట్టభద్రులు ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని, తమ పేరు ఓటరు జాబితాలో నమోదైందో లేదో సరిచూసుకోవాలని సూచించారు.

ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావడం ద్వారా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, ఉద్యమకారుడు బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ మంద జగన్, చింతకింది మల్లేష్, పాకసాయి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 29, 2026

పరిశ్రమల స్థాపనకు కాంగ్రెస్ ముందు ఉంటుంది

దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

ఈరోజు చేగుంట మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..

గత రెండు రోజుల కింద స్థానిక శాసనసభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి ధర్నా చేయడం హాస్యాస్పదంగా ఉంది

ఎందుకంటే దొంగే దొంగ దొంగ అన్నట్టుగా టీఆర్ఎస్ ప్రభుత్వంలో జీవీకే ఇండస్ట్రీకి సర్పంచులు వాళ్లే, అప్పుడు ఆయన ఎంపీగా ఉండి అనుమతులు అప్పుడే ఇచ్చింద్రు.

పల్లె ప్రకృతి వనం ఉండే, దాని పక్కన ప్రజాధనం తోటి నిర్మాణం చేసిన పల్లె ప్రకృతి వనాన్ని డిస్ట్రాయ్ చేసి అదే జీవీకే కంపెనీకి ఇదే టీఆర్ఎస్ ప్రభుత్వం నాయకులు కొత్త ప్రభాకర్ రెడ్డి యాభై లక్షల రూపాయలకు పది ఎకరాల భూమి ఇదే జీవీకే ఇండస్ట్రీకి ఇప్పించింద్రు.

మల్ల ఈరోజు ధర్నా జేసుడు 2022లో ముగ్గురు పిల్లలు చనిపోతే కనీసం అక్కడికి వచ్చిన పాపాన పోలే, అంటే ఏదైనా ప్యాకేజీ ప్రాబ్లమా ఏం ప్రాబ్లం ప్రభాకర్ రెడ్డి గారు మీరు.

మరి ఏం సాధించాలని మీరు ధర్నా విరమణ చేసింద్రు..

ఫ్యాక్టరీ యాజమాన్యం లైట్లు వేయంగానే ట్రక్కు లోపల పెట్టంగానే ఎయిర్ పొల్యూషన్ పోయిందా?

మీ ప్రభుత్వంలో 10 ఎకరాలు 50 లక్షల రూపాయలకు ధారాదత్తం ఆ జీవీకే ఇండస్ట్రీకి ధారాదత్తం చేసిందే మీరు, మరి ఈరోజు పొల్యూషన్ గురించి మాట్లాడుతుంద్రు.

నేను గత సంవత్సరం గౌరవ మంత్రిగారి ఎండార్స్‌మెంట్ తోటి 2025 వ సంవత్సరంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకి ఎయిర్ పొల్యూషన్ అవుతుంది జీవీకే ఇండస్ట్రీ తోటని వాళ్ళకు కంప్లైంట్ చేయడం జరిగింది.

ఆరు,ఏడు నెలల తర్వాత పొల్యూషన్ కంట్రోల్ బోర్డు



విచారణకు నన్ను అక్కడ రిజిస్ట్రార్స్ లోనే సంతకం కూడా పెట్టిన, ఆరోజు వాళ్లకు కూడా చెప్పడం జరిగింది విచారణ బోర్డుకి.

ఇది ఖచ్చితంగా ఎయిర్ పొల్యూషన్ తో పాటు వాటర్ కూడా పొల్యూషన్ అవుతుంది, ఖచ్చితంగా ఈ ఫ్యాక్టరీని బంద్ చేయాలని చెప్పి వారికి చెప్పడం జరిగింది.

వారైతే ఖచ్చితంగా దానిపైన చర్యలు తీసుకుంటాం, ఢిల్లీలో కూడా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు టోటల్ కంట్రోల్ ఢిల్లీలో ఉంటది, మేము ఢిల్లీకి రాసి ఖచ్చితంగా ఢిల్లీ నుంచి తీసుకుంటామని ఆ రోజు ఆ మీటింగ్ లో వాళ్ళు చెప్పడం జరిగింది.

మరి నువ్వు ఎప్పుడైనా ఒక లెటర్ అన్నా రాసినావా? మరి నువ్వు ఒక గౌరవ ఎంపీగా ఉన్నావు, ఎమ్మెల్యేగా ఉన్నావు,మరి ఈ ప్రాంతాలు ఈ విధంగా జరుగుతా ఉంటే నీకేదో అయిందని నాకైతే అనుమానం, నీకేదో ప్యాకేజీ ఏదైనా ప్రాబ్లం ఉన్నట్టున్నది. అందుకే నువ్వు పోయి అక్కడ ధర్నా చేసినావు.

ఏం సాధించినావు, ఏమైనా వేసినావా? కనీసం అప్పుడు పోయి అర్జీ వేయలే, ఈరోజు కేవలం మీ యొక్క వ్యక్తిగత స్వార్థంతోటి ప్రజల్ని రెచ్చగొట్టే పరిస్థితి తీసుకొచ్చినాము.

నేను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా అందరి ఫ్యాక్టరీలకు కూడా ఎవ్వరు డబ్బులు అడిగినా మా దృష్టికి తీసుకురావండి.

ఖచ్చితంగా దీనిపైన రాబోయే రోజుల్లో మన కేంద్ర సెంట్రల్ పొల్యూషన్ బోర్డు నుంచి రాకపోతే ఖచ్చితంగా న్యాయపోరాటం దిశగా ప్రయత్నాలు ఉంటాయి.

ఎందుకంటే గతంలో కూడా ఎన్నో ఒత్తిడిలో వచ్చినా ఏడు సంవత్సరాలు కాలేశ్వరం పైన అవినీతి పైన న్యాయస్థానాలు పోరాడిన చరిత్ర మాకుంది.

ఖచ్చితంగా ప్రజలకు ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం జరిగితే మన పొల్యూషన్ ద్వారా జరిగితే ఖచ్చితంగా ముందుండేది కాంగ్రెస్ పార్టీ అని చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు స్పష్టంగా పేర్కొన్నారు..

ఈ కార్యక్రమంలో చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళరావు,జుఖ్ఖిఎం చైర్మన్ మేకల పరమేష్, చేగుంట మండల పార్టీ అధ్యక్షులు కాశబోయిన భాస్కర్, మెదక్ జిల్లా కార్యదర్శి జూకంటి రాజా గౌడ్, మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, చేగుంట సర్పంచ్ సంద్రుకు ప్రవంతి సతీష్, బోనాల సర్పంచ్ నాగులు, వడియారం గ్రామ సర్పంచ్ అంకన్న గారి సాయికుమార్ గౌడ్, పులిమామిడి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, చిన్న శివునూరు ఉపసర్పంచ్ బోల్ల ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ముజామిల్, స్టాలిన్ నర్సింలు, ఆంజనేయులు, రాజ సెల్ అధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొండి శ్రీనివాస్, యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, చేగుంట మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మోహన్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ సురేష్, కన్యారం సతీష్, దుబ్బాక నియోజకవర్గం కో-ఆర్డినేటర్ సోలిపేట ప్రసాద్ రెడ్డి గార్లు పాల్గొన్నారు..

వేసవి విద్యుత్ డిమాండ్‌కు ముందస్తు సన్నద్ధతపై ట్రాన్స్‌కో--టీజీఎస్‌పీడీసీఎల్ సమన్వయ సమావేశం

నవంబర్, డిసెంబర్ నెలల్లోనే వేసవి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయడంపై దృష్టి

హైదరాబాద్, అక్టోబర్ 28, జన తెలంగాణ

రాబోయే వేసవిలో పెరగనున్న విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొని, వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు టీజీ ట్రాన్స్‌కో, టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా రంగారెడ్డి జోన్ పరిధిలో నిర్వహించిన సమీక్షలో వేసవి కార్యాచరణ ప్రణాళిక, విద్యుత్ మౌలిక సదుపాయాల బలోపేతం, నిర్వహణపరమైన సమస్యల పరిష్కారంపై చర్చించారు.



వేసవిలో పెరిగే విద్యుత్ అవసరాలను ముందుగానే అంచనా వేసి, అధిక లోడ్ ఉన్న సబ్‌స్టేషన్లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్లను గుర్తించాలని సమీక్షలో దృష్టి సారించారు. అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్య పెంపు, విద్యుత్ లైన్ల మరమ్మతులు, తక్కువ వోల్టేజీ సమస్యల పరిష్కారం, అదనపు సామర్థ్యం కోసం ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్లు, లైన్ కనెక్టివిటీకి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయడం వంటి అంశాలను చర్చించారు.

విద్యుత్ ప్రసార, పంపిణీ వ్యవస్థల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, హెచ్‌టీ సబ్‌స్టేషన్లకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరా వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంపై అధికారులు దృష్టి సారించారు. ముఖ్యంగా నవంబర్, డిసెంబర్ నెలల్లో అవసరమైన ముందస్తు పనులను గుర్తించి, వేసవి ప్రారంభానికి ముందే విద్యుత్ వ్యవస్థను సిద్ధం చేయడం ద్వారా సరఫరా అంతరాయాలను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు: టీజీ ట్రాన్స్‌కో తరఫున వీరేంద్ర కుమార్ ఓఆర్, చీఫ్ ఇంజనీర్ (మెట్రో జోన్), ఇతర సూపరింటెండింగ్ ఇంజనీర్లు, డివిజనల్ ఇంజనీర్లు; టీజీఎస్‌పీడీసీఎల్ తరఫున ఎల్. గోపయ్య, చీఫ్ ఇంజనీర్ (ఆపరేషన్స్), ఆర్ఆర్ జోన్ రాజు టి. చంద్రశేఖర్ లక్ష్మీనారాయణ సరూర్ నగర్ రాజు తో పాటు వివిధ సర్కిళ్ల ట్రాన్స్‌కో, టీజీఎస్‌పీడీసీఎల్‌కు చెందిన లైన్స్, ఆపరేషన్స్, మాస్టర్ ప్లాన్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

టీజీ రెడ్కో వైస్‌ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జితేశ్ వి. పాటిల్, ఐఏఎస్

హైదరాబాద్, అక్టోబర్ 28, జన తెలంగాణ



టీజీఎస్‌పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) జితేశ్ వి. పాటిల్, ఐఏఎస్ టీజీ రెడ్కో (ఒ+=జుణజూ) వైస్‌ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలను (ఖీూాజ) స్వీకరించారు.బుధవారం నాడు హైదరాబాద్‌లోని టీజీ రెడ్కో కార్యాలయంలో వారు ఈ బాధ్యతలను చేపట్టారు.

33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన డైరెక్టర్ వి. శివాజీ

హైదరాబాద్ అక్టోబర్ 28 జన తెలంగాణ



అంతాయపల్లి గ్రామం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని ఐడీఓసీ (×ణూజ), అంతాయిపల్లి వద్ద నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను బుధవారం రోజు టీజీఎస్‌పీడీసీఎల్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వి. శివాజీ ప్రారంభించి, విద్యుత్ ఛార్జింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ సీఈ రమేష్ ఎస్ఈ జ్ఞానేశ్వర్ ఎం.పీ. విభాగానికి చెందిన సీఈ, ఎస్ఈ, డీఈలతో పాటు మేడ్చల్ ఆపరేషన్స్ విభాగానికి చెందిన అధికారులు, ఏడీఈలు, ఏఈలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నూతన సబ్‌స్టేషన్‌కు సంబంధించిన టెస్టింగ్, కమీషనింగ్ ప్రక్రియను సంబంధిత ప్రాజెక్ట్స్, ఆపరేషన్స్, ఎం.పీ. విభాగాల ఇంజినీర్ల సమక్షంలో నిర్వహించారు. సబ్‌స్టేషన్‌లోని విద్యుత్ పరికరాల పనితీరును పరిశీలించి, సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా ఛార్జింగ్ ప్రక్రియ చేపట్టారు.

ప్రభుత్వ కార్యాలయాలు, కలెక్టరేట్ ప్రాంగణానికి విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా అందించడంలో నూతన సబ్‌స్టేషన్ కీలకంగా నిలవనుంది. విద్యుత్ మౌలిక సదుపాయాల బలోపేతం ద్వారా విద్యుత్ సరఫరా నాణ్యత, స్థిరత్వాన్ని మరింత మెరుగుపరిచేందుకు ఈ ఏర్పాటు దోహదపడనుంది.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బందిని అధికారులు అభినందించారు.

అక్రమంగా అమర్చిన 13 మోటార్లు స్వాధీనం

షంషాబాద్ జోన్‌లో జలమండలి విజిలెన్స్ అధికారుల తనిఖీలు

హైదరాబాద్ అక్టోబర్,28 జన తెలంగాణ

తాగునీటి సరఫరా పైపులైన్లకు అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడుకుంటున్న వారిపై జలమండలి విజిలెన్స్ అధికారులు చర్యలు చేపట్టారు. బుధవారం షంషాబాద్ జోన్ పరిధిలోని డివిజన్-8, కొత్వాల్ గూడ వార్డులోని ఆర్‌బీ నగర్‌లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి 13 అక్రమ మోటార్లను స్వాధీనం చేసుకున్నారు. ఉదయం 11 గంటలకు జలమండలి విజిలెన్స్ బృందం ఈ తనిఖీలు చేపట్టింది.

తాగునీటి సరఫరా పైపులైన్లకు అక్రమంగా అమర్చిన మోటార్లను గుర్తించి తొలగించారు. తాగునీటి పైపులైన్లకు నేరుగా మోటార్లు బిగించి నీటిని తోడుకోవడం వల్ల ఇతర వినియోగదారులకు సరిపడా నీరు అందకపోవడంతో పాటు సరఫరా ఒత్తిడి తగ్గే అవకాశం ఉందని జలమండలి పేర్కొంది. అక్రమ మోటార్ల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.



వ్యసనాలకు 'నో' చెప్పాలి.. ఆరోగ్యకరమైన జీవితానికి పునాది వేసుకోవాలి

సామాజిక ఒత్తిళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలి

చదువుతో పాటు క్రీడలు, పౌష్టికాహారానికి ప్రాధాన్యం ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

విద్యార్థులు సామాజిక ఒత్తిళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ చెడు వ్యసనాలకు స్పష్టంగా 'నో' చెప్పాలని ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సూచించారు. పాఠశాల దశ నుంచే మంచి అలవాట్లను అలవర్చుకుని, క్రీడలు, పౌష్టికాహారంతో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వర్చువల్ విధానంలో అందించిన సందేశాన్ని విద్యార్థులతో కలిసి వీక్షించారు. అనంతరం నషా ముక్త్ భారత్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ మత్తుపదార్థాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని, మత్తురహిత సమాజ నిర్మాణాన్ని ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల, కళాశాల దశల్లో స్నేహితుల ప్రభావంతో సరదాగా ఒక్కసారి



ప్రయత్నిద్దామనే ఆలోచనతో మత్తుపదార్థాలు, ఇతర హానికరమైన వ్యసనాల బారిన పడవద్దని విద్యార్థులకు హితవు పలికారు. ప్రారంభ దశలోనే వాటికి దూరంగా ఉంటే భవిష్యత్తులోనూ వ్యసనరహిత జీవితాన్ని కొనసాగించవచ్చని తెలిపారు.

'ఒక్కసారి ప్రయత్నిస్తే ఏమీ కాదు.. మేమూ చేస్తున్నాం.. మాకు ఎలాంటి ఇబ్బంది లేదు' అంటూ స్నేహితులు ప్రోత్సహించినా ప్రభావితం కావద్దని సూచించారు. తోటి విద్యార్థులు అలాంటి అలవాట్లకు లోనైనా, వారితో కలవాలనే ఒత్తిడితో వాటిని అనుసరించకూడదన్నారు. స్నేహం పేరుతో ఎవరైనా బలవంతం చేసినా తమ నిర్ణయంపై దృఢంగా నిలబడి, చెడు అలవాట్లను స్పష్టంగా తిరస్కరించాలని పేర్కొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలతో సన్మార్గంలో పయనించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చదువుకు ప్రాధాన్యం ఇస్తూనే ప్రతిరోజూ క్రీడలు, శారీరక శ్రమకు సమయం కేటాయించాలని సూచించారు. క్రికెట్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ వంటి క్రీడల్లో పాల్గొనడంతో పాటు నడక, పరుగు వంటి వ్యాయామాలను అలవాటు చేసుకోవాలన్నారు.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల శరీరం చురుగ్గా ఉండటంతో పాటు మానసిక ఉల్లాసం



పెరుగుతుందని, చదువుపై ఏకాగ్రత మెరుగుపడుతుందని వివరించారు. మార్కులు, భవిష్యత్తు గురించి అనవసర ఆందోళనకు గురికాకుండా రోజువారీ పనులు, చదువుపై దృష్టి సారించాలని సూచించారు.

పౌష్టికాహారం తీసుకోవడం, నిత్యం వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం వంటి అలవాట్లను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని తెలిపారు. పాఠశాల, కళాశాల దశల్లో మాత్రమే కాకుండా ఉన్నత విద్య, ఉద్యోగ జీవితంలోనూ ఈ అలవాట్లను కొనసాగించాలని పేర్కొన్నారు.

విద్యార్థులు చెప్పిన విషయాలను శ్రద్ధగా విని, ఆలోచించి ఆచరణలో పెట్టేందుకు ప్రయత్నిస్తారని, అందుకే వారితో సంభాషించడం తనకు ఇష్టమని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో తెలియజేసిన అంశాల ప్రయోజనాలను గుర్తించి, మంచి అలవాట్లను జీవితంలో భాగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ అల్లం అప్పయ్య, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, సెక్రటరీ రాజిరెడ్డి, కోశాధికారి శిరుప సతీష్‌కుమార్, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

గంగకత్వ కాలువ ఆధునీకరణకు రూ.37.81 కోట్ల నిధులు.. జగ్గారెడ్డి, నిర్మల కృషి

11 గ్రామాల్లో 3,300 ఎకరాలకు సాగునీరు.. 2028 జూన్ నాటికి పనులు పూర్తి చేయడమే లక్ష్యం

నవంబర్‌లో మంత్రుల చేతుల మీదుగా శంకుస్థాపన.. కాలువను పరిశీలించి అధికారులతో సమీక్షించిన జగ్గారెడ్డి

ఏడో నిజాం కాలంలో నిర్మించిన గంగకత్వ కాలువ ఆధునీకరణకు రూ.37.81 కోట్ల నిధులు మంజూరు కావడంతో, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా పనులను వేగవంతం చేయాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అధికారులకు సూచించారు. సదాశివపేట మండలం సూరారం గ్రామంలోని గంగకత్వ ప్రాజెక్టును ఆయన పరిశీలించి, సాగునీటి శాఖ అధికారులతో పాటు ఆయకట్టు గ్రామాల రైతులు, స్థానిక నాయకులతో సమీక్ష నిర్వహించారు.గంగకత్వ కాలువ ఆధునీకరణకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, వివేక్‌లకు జగ్గారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. నవంబర్‌లో మంత్రుల చేతుల మీదుగా పనులకు శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకుంటామని, 2028 జూన్ నాటికి పనులు పూర్తి చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రాజెక్టును(ప్రారంభించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. గంగకత్వ కాలువ పరిధిలోని 11 గ్రామాలకు చెందిన సుమారు 3,300 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడమే ఆధునీకరణ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సదాశివపేట మండలంలో సుమారు 16 కిలోమీటర్ల మేర విస్తరించిన ఈ కాలువకు 28 చెరువులు అనుసంధానమై ఉన్నాయని పేర్కొన్నారు. కాలువ చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా



సమగ్రంగా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.కాలువ ఆధునీకరణ కోసం రెండేళ్ల క్రితమే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరానని, పలుమార్లు అధికారులతో సమీక్షలు నిర్వహించి నిధుల మంజూరుకు కృషి చేశానని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా లేకపోయినా రైతుల ప్రయోజనాల కోసం నిధులు తీసుకురావడంపై ప్రత్యేకంగా దృష్టి సారించానన్నారు. చారిత్రక ప్రాధాన్యం ఉన్న గంగకత్వ కాలువను ఆధునీకరించే అవకాశం రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ల ప్రయోజనాల కంటే రైతుల అవసరాలకే ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.

లీకేజీల నివారణకు ప్రత్యేక చర్యలుకాలువ లైనింగ్, దెబ్బతిన్న ప్రాంతాల మరమ్మతులు, సీసీ లైనింగ్, తూముల పునరుద్ధరణ, వంతెనల వెడల్పు పెంపు తదితర పనులను జగ్గారెడ్డి సమీక్షించారు. కాలువ పొడవునా తనిఖీలు నిర్వహించేందుకు వీలుగా దారిని పునరుద్ధరించాలని, నీరు వృథా కాకుండా చెరువులకు సక్రమంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

వర్షాకాలంలో కాలువలు తెగిపోవడం, లీకేజీల కారణంగా నీరు వృథా కావడం, చివరి ఆయకట్టుకు సాగునీరు అందకపోవడం వంటి సమస్యలను ఆయా గ్రామాల రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. చందాపూర్, మిలిగిరిపేట, పొట్పల్లి, యెన్కేపల్లి, ఆత్మకూరు, అంకెన్‌పల్లి ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిశీలించి అవసరమైన ఎ ్ న ా ల క ్ ా అంచనాలురూపొందించాలనిఅధికారులనుఆదేశించారు.వా గుపై ఏడు చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు



గంగకత్వ ప్రాజెక్టుకు నీటి ప్రవాహాన్ని పెంచే దిశగా వాగుపై ఏడు ప్రాంతాల్లో చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు జగ్గారెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లా మర్పల్లి ప్రాంతం నుంచి గంగకత్వకు వచ్చే వాగును అభివృద్ధి చేయడం ద్వారా నీటి లభ్యత పెరిగే అవకాశాలను అధికారులతో చర్చించారు. వాగు, ప్రాజెక్టులో పూడిక తొలగింపునకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు.ప్రాజెక్టులో ఆరు నుంచి ఏడు అడుగుల మేర పూడిక తొలగించే అవకాశం ఉందని అధికారులు వివరించగా, సాంకేతికంగా సాధ్యాసాధ్యాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని జగ్గారెడ్డి సూచించారు. కొల్కూర్--నిజాంపూర్ మధ్య మంజీరా బ్యాక్‌వాటర్ కారణంగా పంటలుమునుగుతున్నాయని రైతులు తెలపడంతో, అక్కడ చెక్‌డ్యామ్ నిర్మాణ సాధ్యాసాధ్యాలను పరిశీలించి అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు.

డిసెంబర్‌లోపు టెండర్లు పూర్తి చేయాలని సూచన

దీపావళి అనంతరం పనులకు శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకుంటామని జగ్గారెడ్డి తెలిపారు. డిసెంబర్‌లోపు టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి పనులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. 2028 జూన్ నాటికి పనులు పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని వెల్లడించారు. డిసెంబర్‌లో మరోసారి ప్రాజెక్టును సందర్శించి పనుల పురోగతిని సమీక్షిస్తానన్నారు.

నిధుల మంజూరుకు కృషి చేయడం, రైతులకు

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 29, 2026

ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలి -- గోలి శ్రీనివాస్ రెడ్డి గారు...

●కల్వకుర్తిలో ముఖ్య నాయకుల సమావేశం..పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమంపై దిశానిర్దేశం





కల్వకుర్తి: ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పట్టభద్రులు సమన్వయంతో పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఎస్ కన్వెన్షన్ హాల్‌లో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.

ఓటర్ నమోదు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియలో అర్హులైన ప్రతి పట్టభద్రుడికి అవగాహన కల్పించి, వారు ఓటరుగా నమోదు చేసుకునేలా నాయకులు కృషి చేయాలని గోలి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. కల్వకుర్తి పట్టణం, కల్వకుర్తి మండలం, వెల్దండ మండలాల్లోని గ్రామాలు, వార్డుల వారీగా నాయకులు బాధ్యతలు తీసుకొని నమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

ఓటర్ నమోదు కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని, పట్టభద్రులను కలిసి నమోదు ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అర్హులైన వారు ఎవరూ నమోదు ప్రక్రియకు దూరం కాకుండా నాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రతి గ్రామం, ప్రతి వార్డులో అవగాహన కల్పించాలి

పట్టణం నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పరస్పర సహకారంతో పనిచేస్తూ నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కీలకంగా నిలవాలి

పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియకు ప్రాధాన్యతనిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా కృషి చేయడం అందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో పట్టభద్రుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు నాయకులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు.

ఈ సమావేశానికి కల్వకుర్తి ఎమ్మెల్సీ ఇన్‌చార్జి రజిని సాయి చందు ముఖ్య అతిథి గా హాజరయ్యారు.

వారితో పాటు కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం గారు..

కార్యక్రమంలో కల్వకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్,మాజీ జడ్పీటీసీలు దశరథ్ నాయక్,విజిత రెడ్డి,వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సాహెద్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య,కాటన్ మిల్ అధ్యక్షుడు సూర్య ప్రకాష్,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,కౌన్సిలర్ రాములు,మాజీ సర్పంచ్ సుశీల ఈశ్వర్,మాజీ సర్పంచులు జంగయ్య,అంజి నాయక్, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,జిల్లా నాయకులు నాగులు నాయక్,మాజీ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జోగయ్య,కొమ్ము శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ హన్మంత్ నాయక్,ఏలికల్ సర్పంచ్ కృష్ణయ్య,తోటపల్లి సర్పంచ్ సత్యనారాయణ,వెంకటాపూర్ సర్పంచ్ రాజు,వేపూర్ సర్పంచ్ నాగరాజు,అజిలాపూర్ సర్పంచ్ రమేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీలు శోభ శేఖర్ రెడ్డి,జ్యోతినిరంజన్,మాజీ కౌన్సిలర్ తాహిర్ అలీ,మాజీ సర్పంచ్ శంకర్ నాయక్,మాజీ కో-ఆప్షన్ సభ్యుడు రుక్నుదిన్,వార్డు సభ్యులు ముత్యాల నరేష్, కిషోర్,సునీత ఆనంద్‌తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టభద్రులు,కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియను

రోడ్డు ప్రమాదంలో గాయపడిన డ్యాన్స్ మాస్టర్ శేఖర్‌కు పరామర్శ.. రూ.5 వేల ఆర్థిక సాయం





కల్వకుర్తి: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన డ్యాన్స్ మాస్టర్ శేఖర్‌ను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం పరామర్శించారు. శేఖర్ నివాసానికి వెళ్లిన వారు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో తలకు తీవ్ర గాయం కావడంతో పాటు కాలు ఫ్రాక్చర్ అయిన నేపథ్యంలో ఆయన త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితం కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డ్యాన్స్ మాస్టర్ శేఖర్‌కు రూ. 5,000 ఆర్థిక సాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు సింగం విజయ్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సాహెద్, మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, కౌన్సిలర్ రాములు, జిల్లా నాయకులు నాగులు నాయక్, మాజీ సర్పంచ్ అంజి నాయక్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జోగయ్య, వార్డు సభ్యులు నరేష్, కిషోర్, ప్రవీణ్, బుచ్చిబాబు, జంగిర్, నగేష్, రామకృష్ణ, బర్కం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

చింతకుంట చెరువు పరిరక్షణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలి

●మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులు, ప్రభుత్వ స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల మున్సిపల్ పరిధిలోని చింతకుంట చెరువు పరిరక్షణకు సమగ్ర ప్రణాళిక రూపొందించి, తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుధవారం జిల్లా కలెక్టర్ మున్సిపల్, నీటిపారుదల శాఖల అధికారులతో కలిసి చింతకుంట చెరువును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు ప్రస్తుత పరిస్థితి, పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు, ఇతర సంబంధిత అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. చెరువు స్థలాన్ని పరిరక్షించేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసి, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

అనంతరం నూతనంగా నిర్మించనున్న కోర్టు భవనాల సముదాయానికి కేటాయించిన స్థలాన్ని; రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ భవన నిర్మాణానికి కేటాయించిన భూమిని కలెక్టర్ పరిశీలించారు. ఆయా స్థలాలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకొని, నిర్మాణ పనులకు అవసరమైన ఏర్పాట్లపై సమీక్షించారు.

తదుపరి మున్సిపల్ పరిధిలోని నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించి, అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని సూచించారు.

ప్రభుత్వ స్థలాల పరిరక్షణతో పాటు ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనివ్వాలని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్‌తో పాటు మున్సిపల్, నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ వారోత్సవాల్లో సెయింట్ థామస్ ఆల్టిట్యూడ్ హైస్కూల్‌లో వ్యాసరచన పోటీలు

●పోలీసుల సేవలపై విద్యార్థులకు అవగాహన



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి పోలీస్ వారోత్సవాలను పురస్కరించుకుని ఎల్కతుర్తి పోలీసుల ఆధ్వర్యంలో సెయింట్ థామస్ ఆల్టిట్యూడ్ హైస్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. పోలీసుల సేవలు, విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు, ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో వారి పాత్ర తదితర అంశాలపై విద్యార్థులు వ్యాసాలు రాశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోలీసుల సేవలు, త్యాగాలు, బాధ్యతల గురించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రజల రక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తూ, ఆపద సమయంలో అండగా నిలుస్తారని తెలుసుకున్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ సమాజంలో భద్రతా భావాన్ని పెంపొందించేందుకు పోలీసులు చేస్తున్న కృషిపై అవగాహన పొందారు. ఎల్కతుర్తి ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణ, బాధ్యత, సేవాభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలని, చదువుతో పాటు సామాజిక బాధ్యతను గుర్తించి మంచి పౌరులుగా ఎదగాలని అన్నారు. సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పోలీసుల విధులు, సేవలపై అవగాహన పెంచడంతో పాటు సమాజం పట్ల బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అశోక్, వైస్ ప్రిన్సిపల్ లింగ మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, సురేష్, ఉపాధ్యాయ బృందం, ఎల్కతుర్తి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వేయి స్తంభాల రుద్రేశ్వర స్వామి ఆలయ హుండీల లెక్కింపు పూర్తి

●స్వామి వారి హుండీ ఆదాయం రూ.13.87 లక్షలు
●నందనం కవిత పర్యవేక్షణలో హుండీల లెక్కింపు



హనుమకొండలోని చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో వినాయక చవితి, దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన హుండీలను బుధవారం లెక్కించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ హనుమకొండ జిల్లా పరిశీలకులు నందనం కవిత పర్యవేక్షణలో ఆలయ నాట్య మండపంలో ఈ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఉదయం స్వామివారికి నిత్యాహ్నిక కార్యక్రమాలు, రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం హుండీల లెక్కింపు చేపట్టారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4,99,742, సేవా రుసుముల ద్వారా రూ. 8,87,500 ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి డి. అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయానికి మొత్తం రూ. 13,87,242 ఆదాయం సమకూరింది. ఈ మొత్తాన్ని జాతీయ బ్యాంకు అయిన సెంట్రల్ బ్యాంక్‌లో జమ చేసినట్లు పేర్కొన్నారు. ప్రాచీనమైన ఈ దేవాలయంలో నిర్వహించే వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు లక్షలాది మంది భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకోవడం, మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో రాజరాజేశ్వర మహిళా సమైక్య సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, ఆలయ సిబ్బంది నరిగె మధుకర్, లింగబత్తిని రామకృష్ణ, హనుమకొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిన్న గజ్వేల్ లో జరిగిన డీలర్ల రాష్ట్రసదస్సులో మాట్లాడిన హరీష్ రావుగారిమాటల్లో నిజంలేదు



నిన్న గజ్వేల్ లో జరిగిన డీలర్ల రాష్ట్ర సదస్సులో మాట్లాడిన హరీష్ రావుగారి మాటల్లో నిజం లేదు 10 సంవత్సరాలు రేషన్ డీలర్ల సమస్యలు పట్టించుకోకుండా కనీసం వారి కమిషన్ పెంచటానికి కూడా అ ఇష్టంగా ప్రవర్తించిన హరీష్ రావు గారు రాష్ట్ర సివిల్ సప్లై శాఖ మాత్యులు శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి గారిని డీలర్లను కలవలేదు టైం కూడా ఇవ్వలేదని విమర్శించటం తగదు,,,రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, ఈరోజు హుజూర్నగర్ పట్టణంలో వారి నివాసం ఐ ఎన్ టి యు సి ఆఫీసులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడినారు రాష్ట్ర డీలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇటీవల జిల్లాల బాధ్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారి ఇంటి (హైదరాబాదు)వద్దకు రాగా వారిని కలిసి వారితో మాట్లాడి వినతిపత్రం తీసుకొని వారు డీలర్ల సమస్యల పట్ల మా ప్రభుత్వం సాధ్యమైనంత వరకు తీర్చడానికి సుముఖంగా ఉన్నదని తెలిపి గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు గౌరవ డిప్యూటీ ముఖ్యమంత్రి గారికి డీలర్ల సమస్యను లెటర్ ద్వారా తెలియజేసి త్వరలో డీలర్ల బాధ్యులతో చర్చిస్తామని తెలిపినారు ఈ విషయం తెలియకుండా గౌరవ, దీతీం డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు గారు రాష్ట్ర ప్రభుత్వంపై మరియు, ఉత్తంకుమార్ రెడ్డి గారి టైం కూడా ఇవ్వట్లేదని మాట్లాడటం ను ఖండిస్తున్నాము, గత బి ఆర్ ఎస్ హయాంలో వారి ప్రభుత్వం పై అనేక సంవత్సరాలు పోరాటం చేస్తున్న కనీసం డీలర్లను గుర్తించకుండా ఎంతో అవమానాలకు గురి చేసిందని ఆరోజు ప్రతిపక్ష నాయకునిగా ఉన్న ఉత్తంకుమార్ రెడ్డి గారు టిఆర్ఎస్ నాయకత్వాన్ని ప్రశ్నించగా ఆ వెంటనే 300 రూపాయలు కమిషన్ అడిగితే కేవలం 70 రూపాయలు పెంచి చేతులు దులుపుకున్నారని వారు విమర్శించారు,, ఇట్టి సమావేశంలో రాష్ట్ర డీలర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు ఎస్ డి అజ్మతుల్లా,,ప్రధాన కార్యదర్శి గుండు గురవయ్య,యూనియన్ నాయకులు రాగం లింగయ్య,మామిడి కాశయ్య, పేరబోయిన వెంకటేశ్వర్లు,అర్వపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు,

ఆర్థిక సహాయం అందజేత



చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామానికి చెందిన సుధ బాలయ్య మరణించిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు కంటరెడ్డి తిరుపతిరెడ్డి గారు వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగభూషణం, ఉప సర్పంచ్ రాజు, వార్డ్ మెంబర్స్ శమయ్య, గణేష్, రమేష్, మహేష్, ప్రసాద్, శ్రీకాంత్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

భూదాన్ భూములు, రీసర్వే, భూ భారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి,

●రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్,



భూదాన్ భూములు, రీ సర్వే, భూభారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), కలెక్టరేట్ పరిపాలన అధికారులతో భూధాన్ భూములు, రీ సర్వే ప్రక్రియ, కోర్టు కేసులు, భూ సేకరణ, జి.ఓ. 59, 76, 118 ల సంబంధిత పెండింగ్ దరఖాస్తులు, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, విజిలెన్స్, ఇంటలిజెన్స్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్, మాట్లాడుతూ భూదాన్ భూములకు సంబంధించిన నివేదిక, భూముల రీసర్వే ప్రక్రియ పురోగతి, న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్న భూ సంబంధిత కేసులు, భూసేకరణ అంశాలపై జిల్లాల వారీగా సమీక్షించారు. యు ఎల్ సి భూములు, జి.ఓ. 59, 76, 118 కింద పెండింగ్‌లో ఉన్న క్రమబద్ధీకరణ దరఖాస్తుల స్థితిగతులను సమీక్షించి సంబంధిత దరఖాస్తులను పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా పాత, కొత్త పెండింగ్ దరఖాస్తులకు సంబంధించి క్షేత్రస్థాయిలో విచారణ చేసి, రికార్డులను అనుసరించి వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విజిలెన్స్, ఇంటెలిజెన్స్ విభాగాలకు సంబంధించిన కేసుల పురోగతి వేగవంతం చేయాలని, భూ పరిపాలనకు సంబంధించిన పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించి, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలలో రీ సర్వే పనులు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని, భూభారతి పెండింగ్ దరఖాస్తులు నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా అధికారుల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే, బి, డి సెక్షన్ల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సమాచార కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,



ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సింగరేణి అతిథి గృహానికి విచ్చేసిన రాష్ట్ర సమాచార కమిషనర్ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి నీ, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ లతో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 29, 2026

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరు నమోదు కీలకం...

●జనసేన నాయకులు లోట్లపల్లి పూర్ణచంద్రరావు..





మండల కేంద్రంలో జనసేన నాయకులు మిర్యాలగూడ నియోజకవర్గ పిఓసి సభ్యులు లోట్లపల్లి పూర్ణచంద్రరావు వివిధ ప్రభుత్వ పాఠశాలలు మరియు వర్తక వ్యాపార సంస్థలలో ఖమ్మం,వరంగల్,నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు,ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో సమర్థవంతంగా వినిపించేందుకు ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రుల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు,అనంతరం మాట్లాడుతూ ఖమ్మం,వరంగల్,నల్లగొండ జనసేన పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్లు మేడ రామకృష్ణ,పిఆర్ రాఘవేంద్ర,శ్రీనివాస్ మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా జనసేన పార్టీ ఇన్చార్జి మేకల సతీష్ రెడ్డి సూచనల మేరకు మండల కేంద్రంలోని ప్రాంతాల్లో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కనిపించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించామని అర్హులైన పట్టభద్రులు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడవులోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు,ముఖ్యంగా ఉన్నత విద్యను అభ్యసించిన యువత ఉద్యోగులు నిరుద్యోగ పటభద్రులు ఓటును సద్వినియోగం చేసుకోవాలని ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కేవలం ప్రతినిధులను ఎన్నుకునే ప్రక్రియ మాత్రమే కాదని ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే ముఖ్యమైన వేదిక అని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారా విద్యా ఉపాధి నిరుద్యోగ సమస్యలు యువత భవిష్యత్తు వంటి అంశాలపై తమ అభిప్రాయాన్ని బలంగా వినిపించే అవకాశం ఉంటుందని అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావడంతో పాటు ఇతర అర్హులకు కూడా అవగాహన కల్పించాలని ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకైన భాగస్వామ్యం ద్వారానే ప్రజల సమస్యలకు తగిన ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ పిఓసి సభ్యులు అలవాల పవన్,వీర మహిళ శారద,గోపాల్ నాయుడు,సంతోష్ నాయక్,నాగరాజు,అశోక్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి,

●యువత గంజాయి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలి, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,





ఆరోగ్యంగా ఉన్న ప్రతి వ్యక్తి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పిలుపునిచ్చారు, పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జైపూర్ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో జైపూర్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్, జైపూర్ ఎసిపి ఏ. వెంకటేశ్వర్లు, జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్, తో కలసి హాజరయ్యారు, ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఉద్దేశించి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల గౌరవార్థం ప్రతి సంవత్సరం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, దానిలో భాగంగా వివిధ కార్యక్రమాలను చేపడుతున్నట్టు జైపూర్ పోలీస్ స్టేషన్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషించా దగ్గా విషయమని, యువత రక్తదానం చేయడానికి ముందుకు రావడం శుభ పరిణామమని, రక్తదానం చేయడం వల్ల ప్రాణాలను కాపాడవచ్చునని, ప్రతి పౌరుడు తమ సామాజిక బాధ్యతగా రక్తదానాన్ని చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్, జైపూర్ ఏసిపి ఏ. వెంకటేశ్వర్లు, జైపూర్ సీఐ కె. నవీన్ కుమార్, జైపూర్ ఎస్సై ఎల్. భూమేష్, భీమారం ఎస్సై ఏ. రాజేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

అశ్వారావుపేటలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు

●కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, కాంగ్రెస్ నాయకులు



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను అశ్వారావుపేట మున్సిపాలిటీలోని మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో కేక్ కట్ చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజలకు సేవలందిస్తూ వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో ఆయన విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

ముఖ్యంగా రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో మంత్రి కీలకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, సంక్షేమంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని నాయకులు ప్రశంసించారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ, వారి సంక్షేమం కోసం పనిచేస్తున్న నాయకుడిగా ఆయన ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజలకు మరిన్ని సేవలందిస్తూ, రాష్ట్ర అభివృద్ధిలో మరింత కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని అశ్వారావుపేటలో నిర్వహించిన ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవెల్లి వీరభద్రం, స్టేట్ యూత్ కమిటీ అధ్యక్షుడు జూపల్లి కోదండ వెంకట రామారావు, జిల్లా నాయకులు తుమ్మ రాంబాబు, కాంగ్రెస్ నాయకులు జూపల్లి ప్రమోద్, కాసాని పద్మశేఖర్, నండ్రు రమేష్, కానూరి మోహన్ రావు, తాడేపల్లి రవి, వెలుపుల సత్యనారాయణ, కర్ణాటక శ్రీను, సర్పంచ్ కుంజా శ్రీను, గుజ్జా సంకూర్ రావు అశ్వారావుపేట మున్సిపల్ కౌన్సిలర్లు మిండా హరిబాబు, నార్లపాటి దివాకర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్నాబ్ తుఫాన్ విపత్తులను ఎదుర్కోవడానికి సహాయక చర్యలు ముమ్మరం

●ప్రమాదకర ప్రాంతాలు పరిశీలన
●భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టలిమెడ్







'అర్నాబ్' తుపాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో వాటిల్లే ప్రాంతాలను గుర్తించి ఎన్టీఆర్ ఎఫ్ బృందం మరియు అధికారులు పగడ్బందీ చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేసి 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ అన్నారు. బుధవారం నాడు తన ఛాంబర్ లో భద్రాచలం డీఎస్పీ మరియు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (చీణ=ఖీ) బృందంతో ఒక సమన్వయ సమావేశాన్ని నిర్వహించి వరదలు, భారీ వర్షాలు మరియు ఇతర విపత్తు పరిస్థితులను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన సన్నద్ధతపై ఈ సమావేశంలో చర్చించారు. సమావేశం అనంతరం, సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో భద్రాచలం డీఎస్పీ, ఎన్డీఆర్ఎఫ్ (చీణ=ఖీ) బృందం, డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ణణ=ఖీ) బృందం మరియు అగ్నిమాపక శాఖ అధికారులు కలిసి, భద్రాచలంలోని ప్రమాదకర ప్రాంతాలను (ఙబశ్రీఅవఝీఎశ్రీవ ఖతీఝం) క్షేత్రస్థాయిలో పరిశీలించారు.భారీ వర్షాలు మరియు వరదల సమయంలో ప్రజల భద్రతకు ఎటువంటి ముప్పు కలగకుండా ఉండేలా, ఈ బృందం ప్రమాదకర ప్రాంతాలను తనిఖీ తనిఖీ చేసి భద్రాచలం సబ్-డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లోనూ ఇదే తరహా తనిఖీలు చేపట్టాలని, గుర్తించిన ప్రతి చోటా తగిన భద్రతా చర్యలు ఏర్పాటు చేసి ప్రజల భద్రతను సునిశ్చితం చేయాలని సబ్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీస్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం మరియు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్ నగర్ క్యాంప్ పాఠశాలను సందర్శించిన ప్యానెల్ తనిఖీ బృందం



హుజూర్ నగర్ లోని క్యాంప్ పాఠశాలను ఈరోజు ప్యానెల్ తనిఖీ బృందం (ఝుఅవశ్రీ ×అంజూవష్అశీఅ ఎఝుఎ) సందర్శించింది. ఈ తనిఖీల్లో భాగంగా బృందం సభ్యులు పాఠశాలలోని విద్యా ప్రమాణాలు, బోధనా పద్ధతులు మరియు మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

పాఠశాలలోని తరగతి గదులు, ల్యాబ్స్, గ్రంథాలయం మరియు విద్యార్థులకు అందుతున్న వసతులను అధికారులు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా ముచ్చటించి, వారి విద్యా నైపుణ్యాలను మరియు పాఠ్యాంశాలపై వారికున్న అవగాహనను పరీక్షించారు. పాఠశాల రికార్డులను, రిజిస్టర్లను కూడా బృందం సభ్యులు తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా తనిఖీ బృందం అధికారులు మాట్లాడుతూ... పాఠశాలలో విద్యాబోధన సాగుతున్న తీరు, విద్యార్థుల క్రమశిక్షణ మరియు ఉపాధ్యాయుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యా ప్రమాణాలను మరింత పెంపొందించడానికి మరియు వసతుల మెరుగుదలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, సిబ్బందికి పలు సూచనలు అందించారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ూఖ మహబూబ్ జానీ గారు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పందిరి నర్సిరెడ్డి గారు, వేముల సైదులుగారు, బురా వెంకటేశ్వర్లు గారు,షేక్ జాఫర్ గారు,మండవ ఉపేందర్ గారు, షేక్ అజాం బాబా గారు, వీ. జానకి రామ్ గారు, వీ. సైదులు గారు,+. ఆనంద్ భాస్కర్ గారు

ఉపాధ్యాయ బృందం మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

భరత్‌నగర్ కాలనీలో వాటర్ లైన్, రోడ్డు సమస్య పై ఎమెల్యే ఆగ్రహం

7 నుంచి 10 రోజుల్లో రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులకు మాధవరం కృష్ణారావు ఆదేశం



కూకట్‌పల్లి: ఫతేనగర్ డివిజన్ (ఓల్డ్) పరిధిలోని భరత్‌నగర్ కాలనీలో నెల రోజులుగా కొనసాగుతున్న వాటర్ లైన్ సమస్య, అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా 7 నుంచి 10 రోజుల్లో రోడ్డు పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

స్థానికుల సమస్యలను తెలుసుకునేందుకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భరత్‌నగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్‌లతో కలిసి కాలనీలోని పరిస్థితులను పరిశీలించారు.

పర్యటనలో జలమండలి, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు. కాలనీలో తవ్వకాలు పూర్తికాకపోవడం, రోడ్డు పనులు పెండింగ్‌లో ఉండటంతో ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే పరిశీలించారు.

గత నెల రోజులుగా పనులు పెండింగ్‌లో ఉండటంపై ఎమ్మెల్యే అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు సకాలంలో తాగునీరు అందించడంతో పాటు, రాకపోకలకు అంతరాయం లేకుండా రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రధాన రహదారిపై పనులను అసంపూర్తిగా వదిలేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇకపై ఇటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. వచ్చే 7 నుంచి 10 రోజుల్లో రోడ్డు పనులను పూర్తి చేయాలని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తికాకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులను హెచ్చరించారు.

ప్రజలకు తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడటంతో పాటు, రోడ్డు పనులను నాణ్యతతో పూర్తి చేసి రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో భరత్‌నగర్ కాలనీ వాసులు కృష్ణారెడ్డి, విజయ్ కుమార్, పవన్ రెడ్డి, శాంభశివ రెడ్డి, వీణు, ఉమావతి గౌడ్, శారద, జ్యోతి గౌడ్, హరిత తదితరులు పాల్గొన్నారు.

రేపు హుజుర్నగర్ లో జరగబోయే మీజ ఎన్నిక సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి -న్యాయవాది నగేష్ రాథోడ్, మాజీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు.



హుజుర్నగర్ :తేది :28:10:2026.

ఉమ్మడి నల్గొండ, ఖమ్మం వరంగల్ పట్టుబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలనీ ఈరోజు హుజుర్నగర్ పట్టణ కేంద్రం లో మాజీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు న్యాయవాది నగేష్ రాథోడ్ పత్రిక ప్రకటన లో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా న్యాయవాది నగేష్ రాథోడ్ మాట్లాడుతూ రేపు అనగా తేది :29:10:2026 న ఉదయం 10:30 గంటలకు శ్రీలక్ష్మి నర్సింహా గార్డెన్ ఫంక్షన్ హల్ నందు ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశం జరగబోతుంది అని ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ కంచర్ల కృష్ణారెడ్డి, నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి,హుజూర్నగర్ నియోజకవర్గ యువ నాయకుడు పిల్లుట్ల రఘు విచ్చేయుచున్నారని అదేవిదంగా నియోజకవర్గం లో ఉన్న గ్రాడ్యుయేట్ లు ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకొని రాబోయే ఎలక్షన్ నందు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చావు దెబ్బ కొట్టేలా ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకొనేలా ఈ సన్నాహక సమావేశం లో వచ్చే ముఖ్య అతిధులు దిశా నిర్దేశం చేస్తారని కాబట్టి ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారులు, నియోజకవర్గ పరిధిలో ఉన్న మండల అధ్యక్షులు,అన్ని గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, ఉప సర్పంచులు వార్డు మెంబర్లు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు ముఖ్య నాయకులు ఎమ్మెల్సీ పట్టు బద్రుల ఓటర్లు ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా న్యాయవాది నగేష్ రాథోడ్ పేర్కొన్నారు.

అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనూచౌదరూకట్‌పల్లి కలిసి కుకట్ పల్లి నియోజకవర్గంలో బుధవారం నాడు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుపేదలకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూకట్‌పల్లి నియోజకవర్గంలో దాదాపు 25 వేల మంది నిరుపేదలు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుని ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి, వారికి ఇళ్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.ఇంకా అందుబాటులో ఉన్న 39 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో అర్హులైన నిరుపేదలకు ప్రాధాన్యతనిస్తూ, పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఇళ్లను అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 29, 2026

భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి,

● మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,





భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేసి, సంబంధిత రికార్డులను పరిశీలిస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు తో కలిసి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి., తహసిల్దార్లతో భూ సంబంధిత అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ సి సి ఎల్ ఏ ఆదేశాల మేరకు భూదాన్ భూములకు సంబంధించిన దాన పత్రాలు, పంపిణీ పత్రాలను గుర్తించి, భూదాన్ చట్టం ప్రకారం నిర్దేశించిన ఫార్మాట్లలో వివరాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని తెలిపారు. భూ సంబంధిత కోర్టు కేసుల ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, అవసరమైన కౌంటర్లు దాఖలు చేయాలని తెలిపారు. రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసేందుకు అవసరమైన అదనపు జిఎన్ఎస్ఎస్ రోవర్ పరికరాలను సమకూర్చుకొని, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. జి.ఓ. నంబర్ 59, 76 లకు సంబంధించి ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియను ప్రారంభించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, భూ భారతి పోర్టల్ ద్వారా అందిన పాత, కొత్త ఫార్మాట్లలోని పెండింగ్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి, సంబంధిత రికార్డుల ఆధారంగా వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా పాత ఫార్మాట్లలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను నవంబర్ 10వ తేదీలోగా పరిష్కరించాలని తెలిపారు. కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్ పథకానికి సంబంధించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అంతకుముందు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా గణాంక/ప్రణాళిక అధికారి పాపయ్య లతో కలిసి డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ రాష్ట్ర కన్సల్టెంట్ కె. కృష్ణయ్య, మాస్టర్ ట్రైనర్ శరణ్య ఆధ్వర్యంలో ఛార్జ్ అధికారులు, అదనపు ఛార్జ్ అధికారులకు నిర్వహించిన జనగణన సంబంధిత 2 రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన నిర్వహణకు సంబంధించి శిక్షణలో ఏవైనా సందేహాలు ఉంటే శిక్షకులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. జనగణన ప్రక్రియ ప్రారంభమయ్యే నాటికి అవసరమైన అన్ని వివరాలు, రికార్డులతో సిద్ధంగా ఉండాలని, సంబంధిత అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ముందస్తు సన్నద్ధతతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ప్రభుత్వబ్రాహ్మణ ఉద్యోగి మరణమునకు కారణమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

●ఎ పి సీఎం చంద్రబాబు మృతి చెందిన బ్రాహ్మణ ప్రభుత్వ ఉద్యోగి కుటుంబానికికి పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం ప్రకటించాలి.

●గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం డిమాండ్.



బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ విజయవాడ బ్రాంచ్ మేనేజర్ గుర్తి శ్రీనివాస్ శర్మను ఎంక్వయిరీ పేరుతో తమ వద్దకు రప్పించుకున్న బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రాంప్రసాద్, కార్పొరేషన్ ఎండి దేవాదాయ శాఖ అధికారి చంద్రశేఖర్ ఆజాద్, కోపరేటివ్ సొసైటీ సీఈవో నాగసాయి, త్రిపుర సుందరి లు విచారణ పేరుతో రాష్ట్ర ఎండోమెంట్ కమిషనర్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న కార్యాలయానికి మేనేజర్ శ్రీనివాస్ శర్మనుతమ వద్దకు పిలిపించుకొని నిధుల దుర్వినియోగం విషయంలో అతనిపై బలవంతంగా తీవ్రమైన ఒత్తిడి తెచ్చి కాగితాలపై సంతకాలు చేయించుకొని వాహనంలో తమతో పాటు శ్రీనివాస్ శర్మను తీసుకొని వెళ్లి, మార్గమధ్యంలో శ్రీనివాస్ శర్మ గోదావరి నదిలో తనంతట తానే దూకాడని ప్రచారం చేస్తున్న పైన తెలిపిన అధికారుల పై వెంటనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి శ్రీనివాస్ శర్మ మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల.రవికుమార్ రాష్ట్ర కార్యదర్శి బుక్కపట్నం. రామాచార్యులు డిమాండ్ చేశారు.
శ్రీనివాస్ శర్మ మృతికి కారణమైన వారిపై శాఖా పరంగా అనేక కేసులు ఉన్నట్లు కూడా తెలుస్తోందని, శ్రీనివాస్ శర్మ సూసైడ్ నోట్లో ఉన్న నలుగురిపై వెంటనే కేసు నమోదు చేసి ప్రస్తుత న్యాయమూర్తి ద్వారా విచారణ జరిపించాలని దోషులపై కఠిన చర్యలు తీసుకుని బ్రాహ్మణ సమాజానికి న్యాయం చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు కు విజ్ఞప్తి చేస్తున్నట్లు బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల రవికుమార్ విజ్ఞప్తి చేశారు.
అలాగే మృతి చెందిన శ్రీనివాస్ శర్మ కుటుంబానికి ఏపీబ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సిరిపురపు. శ్రీనివాస్ శర్మ మరియు అక్కడి బ్రాహ్మణ సంఘాల విజ్ఞప్తి మేరకు మృతి చెందిన శ్రీనివాస్ శర్మ కుటుంబానికి 5 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని బ్రాహ్మణ సంఘాలు కోరుతున్నాయి.

మంచిర్యాల జిల్లాను 'సురక్షిత్ ప్లస్' దిశగా తీసుకువెళ్లేందుకు సమన్వయంతో కృషి చేయాలి,

●జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, అదనపు కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాకేష్ గుప్తా,



మొబిలైజేషన్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా 'సురక్షిత్' హోదాను సాధించడం అభినందనీయమని జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, అదనపు కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాకేష్ గుప్తా తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సన్మాన్ సమా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, అదనపు కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ మాట్లాడుతూ సురక్షిత్ హోదాను సాధించడంలో జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం కృషి అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో 'సురక్షిత్ ప్లస్' హోదాను సాధించే దిశగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.
జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణలో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించడం, క్షేత్రస్థాయిలో మొబిలైజేషన్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం జరిగిందని తెలిపారు. వివిధ శాఖలు, ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల సమిష్టి కృషితో జిల్లాకు గుర్తింపు లభించిందని తెలిపారు. సాధించిన ప్రగతిని కొనసాగిస్తూ, హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ చర్యలను మరింత విస్తృతం చేయాలని, ప్రజలకు అవసరమైన అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని అధికారులకు సూచించారు. అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశిత లక్ష్యాలను సాధించడం ద్వారా జిల్లాను 'సురక్షిత్ ప్లస్' హోదా దిశగా తీసుకువెళ్లాలని తెలిపారు.
అనంతరం జిల్లాలో 'సురక్షిత్' హోదా సాధించేందుకు విశేష కృషి చేసిన పలువురు సిబ్బందిని ఈ సందర్భంగా ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు.
కార్యక్రమంలో డిఎంఓ వెంకటేశ్వర్లు, దిశ సి పి ఎం ఎ.నీలిమ, దిశ సిఎస్ఓ రాజేష్, డిఎండిఓ సంతోష్, ఎల్డబ్ల్యూఎస్ సూపర్వైజర్ శ్రీకాంత్, ఆరోగ్య శాఖ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దాంపూర్ లో ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్ ప్రోగ్రాం,

భీమారం మండలంలోని దాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం రోజున భీమారం మండల సమైక్య ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భీమారం మండల ఐకెపి ఎపిఎం గడ్డం శ్రీనివాస్ గౌడ్, మాట్లాడుతూ గ్రామీణ ప్రజల జీవనోపాదులను మెరుగుపరచడం, రైతులు, మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్ (సమగ్ర వ్యవసాయ విధానం) అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం జరిగిందని, సమగ్ర వ్యవసాయ విధానాల ద్వారా రైతులు, మహిళా సంఘాలు, గ్రామీణ కుటుంబాలకు స్థిరమైన ఆదాయ వనరులను కల్పించడం, వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడం, గ్రామీణ జీవన ప్రమాణాలను మెరుగుపరచడం వంటి అంశాల పై మహిళలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో దాంపూర్ సర్పంచ్ చేగొండ కొమురయ్య, డిపిఎం రాజు భాయ్, ఎంపీడీవో డి. వీణ, ఎంపీ ఓ సతీష్ రెడ్డి, సీసీశ్రీఅ ధర్మయ్య, రాజ్యలక్ష్మి, వనజ, రాజేశ్వరి, నర్మదా పాల్గొన్నారు





చిన్నారుల ఆరోగ్య సేవల్లో అంగన్వాడీలది కీలక పాత్ర : ఎమ్మెల్యే పాయం.



పినపాక మండలం, సీతంపేట గ్రామంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన అంగన్వాడీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు పాల్గొని భవనాన్ని ప్రారంభించారు.చిన్నారులకు మెరుగైన విద్య, పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ సేవలు అందించడంలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల అభివృద్ధికి, గర్భిణులు, బాలింతలకు అవసరమైన సేవలను అందించేందుకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.
ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని, నూతన అంగన్వాడీ భవనం అందుబాటులోకి రావడంతో సీతంపేట గ్రామంలోని చిన్నారులకు, మహిళలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అప్పా రమేష్ , ఎంపీడీవో సంకీర్త్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు



వాత్సల్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం విధి నిర్వహణలో తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటు 60 మంది రక్తదానం చేశారురాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు ముఖ్య అతిథిపి జే పి సి ఛటర్జీ సార్ కమాండంట్ 17 వ పటాలము సర్దాపూర్ రక్తదానం ప్రాణదానం రక్తదాన కార్యక్రమాన్నీ నిర్వహిస్తున్నారు ముక్య అతిథి పి జే పి సి ఛటర్జీ సార్ గారితో వాత్సల్య బ్లడ్ ఫౌండేషన్ బృందం 17వ బెటాలియన్ యూనిట్ హాస్పిటల్ సర్దాపూర్ రాజన్న సిరిసిల్ల జిల్లా వాత్సల్య బ్లడ్ ఫౌండర్ ఆకారపు సుధాకర్ వాత్సల్య బ్లడ్ ఫౌండేషన్ అధ్యక్షులు లింగంపెల్లి ప్రేమ్ కుమార్ వాత్సల్య బ్లడ్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు బచపల్లి నవీన్ ప్రధాన కార్యదర్శి ముద్రకోల సంతోష్ కుమార్ సహాయక కార్యదర్శి గోరుటపల్లి శ్రీకాంత్గారు కృష్ణారెడ్డి 17వ బెటాలియన్ వారు పాల్గొన్నారు.

నవంబర్ 1న ప్రతిభ స్కాలర్షిప్ పరీక్ష,



జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య,

నవంబర్ 1వ తేదీన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 1వ తేదీ ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కాలేజ్ రోడ్డులో గల గర్ల్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలని తెలిపారు.

రూ.11 లక్షలతో హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులు

శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్



చంద్రపురి కాలనీ: జవహర్ నగర్ పరిధిలోని చంద్రపురి కాలనీ డివిజన్ వెంకటేశ్వర కాలనీలో ఉన్న హిందూ స్మశాన వాటికలో రూ.11 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ బింగి లావణ్య సతీష్ గౌడ్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ.. స్మశాన వాటికను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు మరిన్ని ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు, సీనియర్ నాయకులు మందుల రజిత గోపాల్, కారింగుల రాజు గౌడ్, ఉపాధ్యక్షుడు చిట్టి బాబు, ప్రధాన కార్యదర్శి బూడిద వెంకటేష్, జోగి సునీత, మాధవరెడ్డి, కోశాధికారి అశోక్ గుప్తా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాహుల్ కదం, నాయకులు సాయి కృష్ణ (మిట్టు), బబ్లూ ముదిరాజ్, భాస్కర్ గౌడ్, కిషోర్, మంజుల, రవి, శ్రీరామ్, ఇరగదిండ్ల రాజు, నిర్వాహకులు యాదయ్య, యాదగిరి, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబర్ 29, 2026

నవ్విస్తూనే ఆలోచింపజేలా.....!!



"కార్మికులు ఎంతో కాలం పోరాడి సాధించుకున్న 44చట్టాల్ని.. కేంద్ర ప్రభుత్వం 'ఫోర్ లేబర్ కోడ్స్' ద్వారా నిర్వీర్యం చేస్తోంద"ని అన్నారు నటుడు, దర్శక నిర్మాత ఆర్.నారాయణమూర్తి. రాజ్యాంగం కల్పించిన పని హక్కు నేడు కాలరాస్తున్నారని.. రిజర్వేషన్లని కోల్పోతున్నామని.. ప్రభుత్వ సంస్థలన్నీ మూతపడుతున్నాయని.. ప్రైవేట్, విదేశీ కంపెనీల ఆధిపత్యం పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్, ఐటీ కంపెనీలు నిర్దిష్ట సమయపాలన లేకుండా యువతతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నాయని విమర్శించారు. ఆయన మంగళవారం హైదరాబాద్‌లో 'హుషారు 2' చిత్ర టీజర్ రిలీజ్ వేడుకలో పాల్గొన్నారు. విజయవంతమైన 'హుషారు' చిత్రానికి కొనసాగింపుగా శ్రీహర్ష కొనుగంటి తెరకెక్కించిన చిత్రమిది. అశోక్ గల్లా, రాహుల్ రామకృష్ణ, రవి ఆంటోని, దినేశ్ తేజ్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. రాహుల్ వర్మ నిర్మించారు. ఈ సినిమాలో ఆర్.నారాయణమూర్తి ఓ ప్రత్యేక పాత్ర పోషించారు.ఈ చిత్రం త్వరలో థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా టీజర్ విడుదల చేశారు. అనంతరం ఆర్.నారాయణమూర్తి మాట్లాడుతూ.. "ఈ చిత్రంలో దర్శకుడు శ్రీహర్ష నాకు ఓ గొప్ప వేషం ఇచ్చారు. టీజర్ చూస్తుంటేనే మహదానందంగా అనిపించింది. 'హుషారు'లో శ్రీహర్ష ఎంతగా నవ్వించారో.. ఈ 'హుషారు 2'తో అంతగా నవ్విస్తూనే అందర్నీ ఆలోచింపజేస్తారు. నేటి సమాజంలోని నిరుద్యోగ సమస్యని దీంట్లో టచ్ చేశారు. సమాజానికి ఉపయోగపడేలా ఓ మంచి పని చేసే నలుగురి కుర్రాళ్లకు అండగా నిలిచే పాత్రలో నేను నటించా" అన్నారు. "నా నిజ జీవితంలోని కొన్ని వాస్తవ సంఘటనల్ని స్ఫూర్తిగా తీసుకుని చేసిన చిత్రమిది. స్నేహం కీలకంగా ఉంటుంది" అన్నారు దర్శకుడు శ్రీహర్ష. హీరో అశోక్ గల్లా మాట్లాడుతూ.. "హుషారు'తో పోల్చితే రెండింతల వినోదం, క్రేజీనెస్ ఉన్న చిత్రమిది" అన్నారు. ఈ కార్యక్రమంలో రాహుల్ రామకృష్ణ, రాహుల్ వర్మ, విధి యాదవ్, దినేశ్ తదితరులు పాల్గొన్నారు.



పడమటవీధి జానకి

'మిరాయ్', 'కొరియన్ కనకరాజు' సినిమాలతో వరుస విజయాల్ని సొంతం చేసుకున్న రితికానాయక్ పడమటవీధి జానకి పాత్రలో సందడి చేయనున్నారు. ఆమె 'పవర్ పేట'లో కథానాయికగా నటిస్తున్నారు. సందీప్‌కిషన్ కథానాయకుడిగా... కృష్ణచైతన్య దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మిస్తున్నారు. రితికానాయక్ పుట్టినరోజును పురస్కరించుకుని మంగళవారం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని విడుదల చేశారు. ఇందులో ఆమె పడమట వీధి జానకిగా సంప్రదాయం ఉట్టిపడే అందమైన పాత్రలో నటిస్తున్నట్టు తెలిపింది చిత్రబృందం. ప్రేమ, గౌరవం, రాజకీయాలతో ముడిపడిన ఈ చిత్రంలో కథానాయకుడు సందీప్‌కిషన్... సేనాపతి రవి పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: మణిశర్మ, ఛాయాగ్రహణం: మది, కూర్పు: శ్రీకర్‌ప్రసాద్, ప్రొడక్షన్ డిజైన్: రామకృష్ణ, మోనికా.



తెరపై 'ఈరా' మ్యాజిక్‌కు వేళాయే!

ప్రసవానంతరం కూడా కాలికి గజ్జెకట్టి ప్రదర్శన ఇచ్చి ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించిన.. ప్రముఖ జానపద కళాకారిణి విశాఖాయి జీవిత ప్రయాణాన్ని తెరపై కళ్లకు కట్టినట్టు చూపించబోతున్నట్టు 'ఈరా' చిత్ర టీజర్‌తో ఇటీవలే స్పష్టం చేసింది ఆ సినీబృందం. ఇందులో ప్రధాన పాత్రధారిగా బాలీవుడ్ అందాల తార శ్రద్ధా కపూర్ నటిస్తున్నారు. ఆగస్టులోనే విడుదల కావాల్సిన ఈ సినిమా వాయిదా పడి డిసెంబరు 4న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ బయోపిక్ ట్రైలర్ విడుదల తేదీని తాజాగా ఇన్‌స్టాలో అధికారికంగా ప్రకటించారు శ్రద్ధ. 'ఈ శుక్రవారం అసలు సిసలైన మ్యాజిక్ చూడబోతున్నారు. అద్భుతమైన దృశ్యం ఆవిష్కృతం కానుంది' అనే క్యాప్షన్‌ని పేర్కొన్నారు. ఈ మేరకు చీకటిలో కిక్కిరిసిన భారీ జనసమూహం లాంతర్లను పట్టుకుని ఆసక్తిగా నృత్యం కోసం ఎదురుచూస్తున్న వీడియోను పంచుకున్నారు.

అందుకే రామాయణలో 'బ్రహ్మ' ఏఐ వాడాం: నితేశ్ తివారీ



భారతీయ సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం 'రామాయణం: రైజ్ ఆఫ్ ఏ లెజెండ్' . దీని డబ్బింగ్‌కు ఏఐ ఉపయోగించారని వార్తలు వస్తున్నాయి. దీనిపై చిత్ర దర్శకుడు నితేశ్ తివారీ స్పందించారు.లాస్ ఏంజెలెస్‌లోని అకాడమీ మ్యూజియం ఆఫ్ మోషన్ పిక్చర్స్‌లో ఈ చిత్ర ప్రపంచ ప్రీమియర్ సందర్భంగా దర్శకుడు ఈ విషయంపై క్లారిటీ ఇచ్చారు. "సినిమాను ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు తమకు నచ్చిన భాషలో చూసేందుకు ఏఐ సాయపడుతుంది. అయితే, డబ్బింగ్ వాయిస్‌లను మాత్రం నిజమైన డబ్బింగ్ ఆర్టిస్టులే అందించారు. పెదవుల కదలికలు సంభాషణలకు సరిపోయేలా చేయడానికే 'బ్రహ్మ' ఏఐని ఉపయోగించాం. డబ్బింగ్ కోసం ఏఐని వాడలేదు" అని నితేశ్ స్పష్టం చేశారు.ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయిపల్లవి సీతాదేవిగా, యశ్ రావణుడిగా నటిస్తున్నారు. సన్నీ దేవోల్ హనుమంతుడి పాత్రలో కనిపించనున్నారు. హన్స్ జిమ్మర్, ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



సాక్షాత్తు హనుమంతుడే.. స్నేహితుడైతే!

ఎలాంటి అంచనాలు లేకుండా ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చి సరికొత్త రికార్డులు సృష్టించింది హిందీ సినిమా 'హనుమాన్ అంశ్'. తాజాగా మరో భక్తిరస చిత్రాన్ని తీసుకురాబోతున్నట్టు ఇన్‌స్టాలో ఓ పోస్టర్‌తో అధికారికంగా ప్రకటించింది ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ మహావీర్ జైన్ ఫిల్మ్స్. 'మేరా యార్ బజరంగీ' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో నటుడు రవికిషన్ ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. అమిత్ ఆర్యన్ దర్శకత్వం వహిస్తున్నారు. "ఈ చిత్రం పౌరాణికంలా కాకుండా ఒక సామాన్యుడికి, దేవుడికి మధ్య ఉన్న స్నేహం నేపథ్యంలో రూపొందుతోంది. ఒక వ్యక్తి స్వచ్ఛమైన స్నేహం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో సాక్షాత్తు హనుమంతుడే అతనికి స్నేహితుడైతే ఎలా ఉంటుందనే కథాంశంతో తీర్చిదిద్దుతున్నార"ని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమా వచ్చే ఏడాది దీపావళికి థియేటర్లలో విడుదల కానుంది.

"సమ్మర్ హాలిడేస్" సినిమా ట్రైలర్ చూశాక నా బాల్యం గుర్తుకువచ్చింది, ఈ దీపావళికి ఫ్యామిలీతో కలిసి ఈ మూవీ చూడండి - ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ లో కింగ్ ఆఫ్ ఎంటర్ టైన్ మెంట్ హీరో శ్రీవిష్ణు

నవంబర్ 6న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న "సమ్మర్ హాలిడేస్"

జన తెలంగాణ సినిమా

కథా బలమున్న చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ గా, డిస్ట్రిబ్యూటర్ గా పేరు తెచ్చుకున్నారు ధీరజ్ మొగిలినేని. ఆయన తన ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై "సమ్మర్ హాలిడేస్" అనే చిల్డ్రన్ మూవీని నిర్మిస్తున్నారు. "సమ్మర్ హాలిడేస్" సినిమాను మన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసే ఒక అందమైన కథతో దర్శకుడు శ్రీకర్ రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో మాస్టర్ రోహన్, మాస్టర్ అరుణ్, బేబి ఖుషి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నవంబర్ 6న "సమ్మర్ హాలిడేస్" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు కింగ్ ఆఫ్ ఎంటర్ టైన్ మెంట్ హీరో శ్రీవిష్ణు అతిథిగా ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

రైటర్ కొండల్ రావు మాట్లాడుతూ - కింగ్ ఆఫ్ ఎంటర్ టైన్ మెంట్ శ్రీ విష్ణు మా సినిమా ట్రైలర్ లాంచ్ చేయడం హ్యాపీగా ఉంది. మా సినిమాను చిన్న పిల్లల సినిమా అంటున్నారు. సోల్టాల్జిక్ మూవీ అంటున్నారు. నేను మాత్రం ఇది ప్యూర్ ఎమోషన్స్ చూపించే సినిమా అని చెప్పగలను. అన్నారు.

నటి వాసుకి మాట్లాడుతూ - ఈ సినిమాలో నటించడం ఒక గౌరవంగా భావిస్తున్నా. నేను బాగా ఇష్టపడిన స్క్రిప్ట్ ఇది. ఇలాంటి పిల్లల సినిమాలు చూసే అవకాశం మనకు తరుచూ రాదు. ఈ సినిమాలో స్వచ్ఛమైన ఎమోషన్స్ చూస్తాం. ఈ కథను అంతే ప్యూర్ గా డైరెక్టర్ శ్రీకర్ తెరకెక్కించారు. ప్రస్తుత ట్రెండ్ లో ఇలాంటి సినిమాలు నేను చూడలేదు. పిల్లలతో పాటు పెద్దలు కూడా ఈ సినిమాను ఎంజాయ్ చేయొచ్చు. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నా. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ యెర్రమల్లి మాట్లాడుతూ - "సమ్మర్ హాలిడేస్" సినిమాకు మ్యూజిక్ కు సంబంధించిన వర్క్ ఫినిష్ చేస్తున్నాను. మూవీ చాలా బాగా వచ్చింది. లీడ్ యాక్టర్స్ అంతా సూపర్బ్ గా పర్ ఫార్మ్ చేశారు. శ్రీ విష్ణు గారు మా లిటిల్ హార్ట్స్ సినిమా ఈవెంట్ కు వచ్చారు మంచి సక్సెస్ అయ్యింది. ఇప్పుడు "సమ్మర్ హాలిడేస్" సినిమా ఈవెంట్ కు కూడా వచ్చారు. ఈ సినిమా కూడా పెద్ద సక్సెస్ అవుతుందని ఆశిస్తున్నా. అన్నారు.



బేబి ఖుషి మాట్లాడుతూ - మా మూవీ ట్రైలర్ మీకు నచ్చిందని నమ్ముతున్నాను. ట్రైలర్ లో ఉన్న ఫ్రెండ్షిప్, ఎమోషన్స్, ఫన్నీ వంటి ఎలిమెంట్స్ అన్నీ ఆకట్టుకున్నాయి. మేము ఈ సినిమా చేస్తున్నప్పుడు ఎంత ఎంజాయ్ చేశామో, థియేటర్స్ లో చూస్తూ మీరూ అలాగే ఫీల్ అవుతారు. ఈ బ్యూటిఫుల్ మూవీలో నటించే అవకాశం కల్పించిన మా డైరెక్టర్ శ్రీకర్, మా ప్రొడ్యూసర్ ధీరజ్ గారికి థ్యాంక్స్. అన్నారు.

మాస్టర్ అరుణ్ మాట్లాడుతూ - "సమ్మర్ హాలిడేస్" సినిమా చూస్తున్నప్పుడు మీరు కూడా ఆ కథలోని ఒక ఫ్యామిలీ మెంబర్ అనే అనుభూతికి లోనవుతారు. నా క్యారెక్టర్ తో మీరు బాగా కనెక్ట్ అవుతారు. ఈ పాత్రకు న్యాయం చేసేందుకు పూర్తి ప్రయత్నం చేశాను. ఆ క్యారెక్టర్ ఎలా ఉందో మీరు చూసి చెప్పాలి. ఈ మధ్య పిల్లలు అమ్మమ్మ వాళ్లింటికి వెళ్లడం తగ్గిపోయి, వెకేషన్స్, టూర్స్ కు వెళ్తున్నారు. కానీ మా సినిమా చూశాక అమ్మమ్మ వాళ్ల ఊరికి వెళ్లి ఆ వాతావరణంలో ఎంజాయ్ చేయాలని అనిపిస్తుంది. అన్నారు.

మాస్టర్ రోహన్ రాయ్ మాట్లాడుతూ - ప్రీ వెడ్డింగ్ షో కంప్లీట్ అయ్యాక నాకు వచ్చిన అవకాశం ఇది. ఆఫర్ వచ్చినప్పుడు ఈ మూవీలో ఏదో ఒక క్యారెక్టర్ ఇస్తారని అనుకున్నా. కానీ లీడ్ రోల్ చేసే అవకాశం వస్తుందని అనుకోలేదు. మా మూవీ ప్రొడ్యూసర్ ధీరజ్ ఎంతో ప్యాషన్ తో ఈ సినిమాను నిర్మించారు. అనుభవం గల, ఎంతోమంది మంచి నటీనటులతో కలిసి ఈ సినిమాలో నటించడం సంతోషంగా ఉంది. మా మూవీలోని ప్రతి క్యారెక్టర్ మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. అన్నారు.

డైరెక్టర్ శ్రీకర్ మాట్లాడుతూ - మా మూవీ ట్రైలర్ మీకు నచ్చిందని ఆశిస్తున్నాం. ట్రైలర్ చూసినప్పుడు మీకు కలిగిన అనుభూతే సినిమా చూస్తున్నప్పుడు కూడా కలుగుతుంది. మా ప్రొడ్యూసర్ ధీరజ్ గారి ప్యాషన్ వల్లే మా సినిమా ఇక్కడిదాకా వచ్చింది. ఆయన ఈ స్క్రిప్ట్ విన్నప్పటి నుంచి ఇప్పటిదాకా సపోర్ట్ చేస్తూనే వస్తున్నారు. మా మూవీ నుంచి రిలీజ్ చేసిన 3 పాటలకు కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. మా చిల్డ్రన్ తో పాటు జయసుధ గారు, వాసుకి, హర్షవర్ధన్..ఇలా ప్రతి యాక్టర్ ఎంతో ఇన్వాల్వ్ అయి పర్ ఫార్మ్ చేశారు. ఇడియట్ లో రవితేజలా మా సినిమాలో రోహన్ ఎనర్జిటిక్ గా కనిపిస్తాడు. అరుణ్ సూపర్బ్ గా నటించాడు. థియేటర్స్ కు వచ్చిన ప్రతి ప్రేక్షకుడి గుండెను తాకేలా మా సినిమా ఉంటుంది. మరికొన్నేళ్ల పాటు మా సినిమా గురించి మాట్లాడుకుంటారు. ఎక్కడా బోర్ ఫీల్ కాకుండా ప్రతి సీన్ ఎంజాయ్ చేసే చిత్రమిది. అన్నారు.

ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ - "సమ్మర్ హాలిడేస్" కథ విన్నప్పటి నుంచి ఈ మూవీని క్వాలిటీగా చేయాలని అనుకున్నాం. అమ్మమ్మ పాత్రలో జయసుధ గారు ఒదిగిపోయారు. వాసుకి గారి క్యారెక్టర్ చూస్తుంటే మా మదర్ గుర్తుకువచ్చారు. హర్షవర్ధన్, రాజీవ్ కనకాల, హర్షిణి..ఇలా ప్రతి ఆర్టిస్ట్ తమ నటనతో మా సినిమాకు మరింత వ్యాల్యూ తీసుకొచ్చారు. చిన్నపిల్లల సినిమా ఎందుకు చేస్తున్నావని, థియేటర్స్ కు జనం వస్తారా అని

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775